ANDHRA JYOTI; Vijayawada. Regd. No. H 543 ★★★ Telephone: 4343

122181



ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

ఏనుగుల ఎగుమతి వ్యాపారం

ఎర్నాకుళం, నవంబర్ 4—స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ వారు కొత్తగా వ్యాపారం మొదలుపెట్టారు. వీరు ఒక ఆరు సంవత్సరాల వయస్సు గల ఏనుగును చెకోస్లొవాకియాకు మొన్న ఎగుమతి చేశారు. ఈ ఏనుగు పేరు "బీనా". స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ ఎగుమతి చేసిన మొట్టమొదటి ఏనుగు ఇదే. విదేశాలలో మన ఏనుగులకు గిరాకీ వున్నందున, ఇక ఈ వ్యాపారాన్ని కూడా చేబట్టాలని ఈ కార్పొరేషన్ నిర్ణయించింది.

సంపుటి 7 :: సంచిక 125 | విజయవాడ, నవంబర్ 5, 1966 శనివారం | 6 పేజీలు :: 10 పైసలు

విశాఖలో ఉక్కుఫ్యాక్టరీ స్థాపనకు సూత్రప్రాయంగా సమ్మతి

భయం భయంగా
ఆంధ్రప్రదేశ్‌లో తిరిగి రైళ్ళరాకపోకలు ప్రారంభం కానున్నాయి

కేంద్ర మంత్రివర్గం నిర్ణయం

వనరులు లభించినప్పుడు తగు చర్యలు

న్యూఢిల్లీ, నవంబరు 3—

విశాఖలో అయిదవ ఉక్కు ఫ్యాక్టరీని స్థాపించడానికి కేంద్ర మంత్రివర్గం "సూత్రప్రాయంగా" అంగీకరించినట్టు తెలుస్తున్నది.

ఎప్పుడు నిధులు లభించితే అప్పుడు ఉక్కుఫ్యాక్టరీని స్థాపించడం జరగగలదు.

నిర్లగ్న ప్రణాళికాకాలంలో ఉక్కుఫ్యాక్టరీ స్థాపన సాధ్యపడగలదనే మాచవలేదు.

ప్రభుత్వ నిర్ణయంపై ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి రేపు లోకసభలో పనివరమైన ప్రకటన చేయగలరు.

హోస్పేట్, సేలంలలో దుక్కు ఇనుము ఫ్యాక్టరీలను స్థాపించాలనే ప్రతిపాదనను కూడా మంత్రివర్గ ఉపసంఘం ఆమోదించింది.

కొంతకాలం క్రితం కేంద్ర మంత్రివర్గం సమావేశంలో ఉక్కుఫ్యాక్టరీ విషయమై తాత్కాలిక నిర్ణయం గైకొనడం జరిగిందని తెలుస్తున్నది.

ఈ విషయానికి సంబంధించిన సాంకేతిక సమస్యల దృష్ట్యా మంత్రివర్గ ఉపసంఘానికి వివేదించడం జరిగింది. ఉపసంఘం సిఫారసుల కూడా కేంద్రమంత్రి వర్గం నిర్ణయానికి అనుగుణంగానే వున్నాయి.

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న ఆందోళన దృష్ట్యా కేంద్రప్రభుత్వం ఈ నిర్ణయం గైకొనలేదని, అంతక్రితమే తాత్కాలిక నిరయం గైకొన్నదని, వివరాల పరిశీలనకు ఉప సంఘానికి వివేదించినదని విశ్వసనీయ వర్గాలద్వారా తెలియవస్తున్నది.

మద్రాసు నగరంలో సెలకు 250 రూపాయలలోపు ఆదాయంగల రక్షణలకు, చేనేత పారిశ్రామికులకు, వర్తకులకు గృహ నిర్మాణానికి యోగ్యమైన అయిదువేల ప్లాటులను కేటాయించడానికి గృహనిర్మాణ సంస్థ సంకల్పించింది.

మద్రాసులో శుక్రవారంకూడా కుంభవృష్టి

సహాయ కార్యక్రమాలకు అవరోధం

మద్రాసు, నవంబర్ 4— నేటి ఉదయం నుంచి కూడా మద్రాసులో కుండపోతగా వర్షం కురుస్తున్న కారణంగా నిన్న తుపాను ప్రమాదంలో నష్టపడినవారికి సహాయపడే కార్యక్రమాలకు అంతరాయమేర్పడింది.

నిన్నటి తుపానువల్ల 29 మంది మరణించడమే గాక నగరంలో బాలబాగం దెబ్బ తిన్నది.

పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. వాలా చెట్లు రోడ్లపై కూలిపోయాయి. టెలిగ్రాఫ్ తీగల వంటివి తెగిపోయాయి.

ఈ దెబ్బతిన్న సౌకర్యాలను పునరుద్ధరించడానికి కూడా నేటి వర్షం అడ్డువచ్చింది. అయినా టెలిఫోన్, టెలిగ్రాఫ్ సౌకర్యాలను తిరిగి కల్పించడానికి యత్నిస్తున్నారు. విద్యుచ్ఛక్తి సరఫరా తిరిగి ప్రారంభమైనది.

నేడు కూడా మద్రాసులో స్కూళ్ళు, కాలేజీలు మూసివేశారు.

ఈ ఉదయం మద్రాసు సెంట్రల్‌కు, ఎగ్మూరు స్టేషన్‌కు చేరవలసిన రైళ్ళు చేరలేదు.

విధ్వంసమైన నౌకకుచెందిన మరి ఎనిమిదిమంది బ్రతికినట్టు వార్త

నిన్న తుపానువల్ల విధ్వంసమైన నౌకకు చెందిన సిబ్బందిలోని మరి ఎనిమిది మందిని కాపాడారని పోలీసులు చెప్పారు.

దీనితో మొత్తం 22మంది సిబ్బందిని కాపాడారు. మిగిలిన 13 మంది జాడ తెలియదు.

తుపానువల్లనే రైలుప్రమాదం

నిన్న రామేశ్వరం-మద్రాసు ప్యాసింజరు రైలుకు చెందిన అరడజను బోగీలు పట్టాలు తప్పడానికి తుపానుగాలి కారణమని దక్షిణ రైల్వే అధికారి ప్రకటించారు.

మద్రాసు ముఖ్యమంత్రి హామీ

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం నేడు రాత్రి జానపథలో మాట్లాడుతూ తుపానువల్ల దెబ్బతిన్న మత్స్యపారిశ్రామికులకు, పాకలలో నివసించే పేదలకు సహాయం చేయడానికి అత్యధిక ప్రాధాన్యమివ్వగలమన్నారు.

తుపాను తగ్గువరకుఖరీదు పట్టిన సూచనలు

మద్రాసు వాతావరణ పరిశోధన కేంద్రం ప్రకటన

మద్రాసు, నవంబరు 4—నిన్న సాయంత్రం ప్రచండమైన పెనుగాలి మద్రాస్ సమీపాన కొస్తాను దాటుతూంటే నష్టగిలి నిశ్చలత్వం నెలకొని వాతావరణ పరిశోధనాలయం [illegible] ప్రత్యేక ప్రకటన చెప్పుతున్నది.

ఆ తుపాను గాలి మరింత శక్తివంతమై తీవ్రరూపం దాలుస్తుందని ఆ ప్రకటన తెలుపుతున్నది.

మద్రాసు నగరంలో, తూర్పు తీర ప్రాంతాలలో చెదురుమదురుగా వర్షపు జల్లులు పడతాయి. వాతావరణం రేపు మెరుగుపడవచ్చు.

నేటి ఉదయం 8 గంటలకు చేరిన సమాచారాన్నిబట్టి దిగువ ప్రాంతాలలో వర్షపాతం

(మిగతా 3 వ పేజీలో)

ఎలెక్షన్ కమిటీ సమావేశంనుంచి సయోధ్యవర్గం నిష్క్రమణ

పి. సి. సి. అధ్యక్షుని రూలింగ్ ఫలితంగా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, నవంబర్ 4—

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు ఇచ్చిన ఒక రూలింగ్‌కు అనుగుణంగా శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నాయకత్వాన సయోధ్యవర్గానికి చెందిన నలుగురు సభ్యులు నేడు ప్రదేశ్ ఎలెక్షన్ కమిటీ సమావేశం నుంచి వెళ్ళిపోవలసివచ్చింది.

సమావేశం కార్యక్రమాలలో పాల్గొనని రాజు తెలియవలసిందని తాను అధ్యక్షుని కోరానన్నారు.

ప్రదేశ్ ఎలెక్షన్ కమిటీ సభ్యులకు దరఖాస్తుదారుల పూర్తి వివరాలు అందచేయాలని ఎ.ఐ.సి.సి. కూడా సూచించింది.

అయితే ఈ ముఖ్యమైన వివరాలను ఈ రోజువరకు అందచేయడం జరగలేదని, తాను తిరిగి ఈ రోజు సమావేశంలో అడిగిన వివరాలు అందచేయడానికి సి. సి. సి. అధ్యక్షుడు, ముఖ్యమంత్రి ఇష్టపడలేదని శ్రీ సుబ్బారెడ్డి తెలిపారు.

ఈ కారణంగా వివరాలు అందజేస్తేగాని తాము సమావేశంలో పాల్గొనలేమని తాను చెప్పానని, సమావేశం కార్యక్రమాలలో పాల్గొనకుండా తాము సమావేశంలో కూర్చొనగలమని కూడా చెప్పానని ఆయన అన్నారు.

ప్రస్తుత సభ్యులకు సంబంధించిన సమాచారాన్ని కూడా పార్టీ నాయకుడు అందజేయలేదు. అట్టి సమాచారం లేకుండా పాత సభ్యులలో ఎవరెవరు రిపైర్ కావాలో నిర్ణయించడం సాధ్యంకాదు.

సభ్యులకు అవసరమైన వివరాలను అందచేయడానికి సిద్ధపడని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు, ముఖ్యమంత్రి మాట్లాడుతూ చర్చలకు పాల్గొన గోరని సయోధ్యవర్గం సభ్యులు సమావేశానికి హాజరు కావనవడం లేదని నిష్కర్షగా చెప్పారు.

(మిగతా 3 వ పేజీలో)

లోకంతీరు

"నా పిల్కా చీర చూచి అది కళ్ళల్లో కారం పోసుకుంటున్నది. ఎక్కడ కొన్నావు. ఎంతకు కొన్నావని అరాలు తీస్తున్నది."

ఉస్మానియా వ్యవహారం:

కొత్త వైస్-ఛాన్సలర్ పదవీ స్వీకారంపై ఇంజంక్షన్ రద్దుకు సుప్రీంకోర్టు తిరస్కృతి

21 వ తేదీన అప్పీలు విచారణకు నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబర్ 4—

ఉస్మానియా విశ్వవిద్యాలయం కొత్త వైస్-ఛాన్సలర్ పదవీ స్వీకారాన్ని నిరోధిస్తూ తొగడ తాము జారీచేసిన ఇంజంక్షన్ ఉత్తర్వును రద్దు చేయడానికి సుప్రీంకోర్టు నేడు నిరాకరించింది.

ప్రధాన న్యాయమూర్తి శ్రీ కె.సుబ్బారావు అధ్యక్షతన నేడు సుప్రీంకోర్టు ఈ తీర్పు యిచ్చింది.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు యిచ్చినతీర్పును ఈ కోర్టు రద్దుచేసింది.

తన ఉత్తర్వు ప్రకారం కొత్త వైస్ ఛాన్సలర్ డాక్టర్ నరసింహారావు ఛార్జి తీసుకొనడంగాని ఆయన విధుమించబడిన పదవిలో పనిచేయడంగాని జరగరాదని చెబుతూ సుప్రీంకోర్టు తన ఇంజంక్షన్‌ను స్పష్టీకరించింది.

అప్పీలు విచారణను ఈనెల 21వ తేదీకి వాయిదా వేసింది.

ప్రధాన న్యాయమూర్తి శ్రీ కె. సుబ్బారావు ఈ కేసును గురించి వ్యాఖ్యానిస్తూ ఉస్మానియా విశ్వవిద్యాలయం ఛాన్సలర్, వైస్-ఛాన్సలర్ ఒకరిని మించి మరొకరు వెళ్ళడానికి యత్నిస్తున్నారని, ఈ దేశంలో ఉన్నత పదవులలో వున్నవారు వ్యవహరించవలసినతీరు యిదికాదని అన్నారు.

నేడు కోర్టులో శ్రీ డి. ఎస్. రెడ్డి తరపు న్యాయవాది శ్రీ ఎం.పి. నెరులాడ్ స్వల్ప కాలం కేసు వాయిదా కోరారు.

హైదరాబాద్ నుంచి కమ్యూనికేషన్ దెబ్బతిన్నదనీ, అందువల్ల కొన్ని పత్రాలను ఇతరులకు పైల్ చేయడానికి వీలుపడలేదనీ ఆయన చెబుతూ, ఇప్పుడే అని అంచనావేయ రేపు పైల్ చేయగలనని అన్నారు.

సుప్రీంకోర్టు ఉత్తర్వును రద్దు చేయాలని న్యాయవాది శ్రీ ఎస్. వి. గుప్తే కోరగా, డాక్టర్ నరసింహారావు ఛార్జి తీసుకొన్న మూడు గంటల తర్వాత కాకి అయిన కోర్టు ఉత్తర్వులను యూనివర్శిటీ నిర్వహణలో ప్రత్యక్షంగా ఏర్పరిచి దన్నారు.

ఈ దశలో అప్పీలును త్వరితంగా విచారణ జరపవలసివున్నదని ప్రధాన న్యాయమూర్తి అన్నారు.

కోర్టు ఉత్తర్వును కొనసాగిస్తే వైస్-ఛాన్సలర్‌గా డాక్టర్ డి. ఎస్. రెడ్డి వ్యవహరించాలా? డాక్టర్ నరసింహారావు వ్యవహరించాలా అన్న చిక్కు ఉత్పన్నంకాగలదని శ్రీ గుప్తే అన్నారు.

ప్రధాన న్యాయమూర్తి: గవర్నర్‌కు, వైస్-ఛాన్సలర్‌కు మధ్య ఒక విధమైనపోటీ వున్నట్టు కనిపిస్తున్నది.

సుప్రీంకోర్టు తన ఉత్తర్వును యిలా సవరించింది.

"ఆంధ్రప్రదేశ్ హైకోర్టుతీర్పు, ఉత్తర్వు రద్దు అయినవి. ఈ కోర్టు అప్పీలును విచారించి తీర్పును వెలువరించేవరకు కొత్త వైస్ ఛాన్సలర్ పదవీ స్వీకారం చేయడంపైన, వైస్-ఛాన్సలర్‌గా వ్యవహరించడంపైన ఇంజంక్షన్ వుండగలదు.

అప్పీలుపై తుది విచారణ ఈ నెల 21వ తేదీన జరగాలి." (యు.ఎన్.ఐ)

చండీఘడ్ సమస్య

అమృతసర్, నవంబర్ 4— కొత్త పంజాబు రాష్ట్రం నుంచి చండీఘడ్ ఇతర నగర ప్రాంతాలను విడదీసిన విషయమై కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని [illegible] 25 నేటికల్లా పునరాలోచించాలని లేకపోతే [illegible] అకాలీ నాయకుడు శ్రీ [illegible] హెచ్చరించారు.

([illegible])

విమానాలు ఇవి: నెల్లూరు 23 నెలల మీటర్ల కడప: 6, మచిలీపట్నం: 2,

వాతావరణం సరిగాలేని కారణంగా నెన్న రద్దుఅయిన విమానం సర్వీసులు నేడు తిరిగి నడుస్తున్నాయి.

బొంబాయి నుంచి కాచ్చెల్ విమానం నేటి ఉదయం 11.15 గంటలకు మద్రాసు కదిలింది. మీనంబాకం విమానాశ్రయానికి నేడు వచ్చిన విమానాలలో ఇదే మొదటిది.

(కొలిమార్తలు 4 వ పేజీలో)

"దౌర్జన్య చర్యలను సహించబోము"

కేంద్ర హోంమంత్రి శ్రీ నందా హెచ్చరిక

న్యూఢిల్లీ, నవంబర్ 4—

చట్ట వ్యతిరేక చర్యలు జరపడాన్ని, దౌర్జన్యంగా వ్యవహరించడాన్ని ప్రభుత్వం సహించబోదని, శాంతి, భద్రతలకు ఎట్టి అవరోధ మేర్పడినా కఠినమైన చర్యలు గైకొనగలదని కేంద్రహోం మంత్రి శ్రీ నందా నేడు స్పష్టం చేశారు.

లోకసభలో అవిశ్వాస తీర్మానంపై జరిగిన చర్చలో ఆయన తోడ్పాటు చేసుకొని ప్రసంగిస్తూ వివిధ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కొందరు వ్యక్తులు తమ ప్రయోజనాలకోసం వినియోగించుకుంటున్నారన్నారు.

దేశంలో సక్రమ ప్రజాజీవనాన్ని భగ్నపరచడానికి ప్రభుత్వం అనుమతించబోదని వారు గుర్తుంచుకోవాలని నందా హెచ్చరించారు.

దేశంలోని వివిధ ప్రాంతాలలో నేడు జరుగుతున్న సంఘటనలు తాత్కాలికమైన పరిణామమని తాను భావిస్తున్నట్టు ఆయన చెప్పారు.

పురోగతి సాధన కృషిలో ఏర్పడిన అంతరాయాలు దేశం ఐక్యతకు ఆటంకం అదిగమించగలదన్న ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

దేశంలోనికి పొరపాట్లన్నిటికీ ప్రాధాన్యత నివ్వడం ప్రతిపక్షాల న్యాయసమ్మతమే అయినా అపరిచితగా ప్రభుత్వ లోపాలను ఎత్తిచెప్పడానికి అవిశ్వాస తీర్మానాలు ప్రతిపాదించడం మంచిపద్ధతి కాదని నందా అన్నారు.

ప్రతిపక్షంవారు ప్రజాస్వామ్యం విలువను తగ్గిస్తున్నారని, అవిశ్వాస ప్రకటన సాధనం శక్తిని దిగజారుస్తున్నారని ఆయన అన్నారు.

"కడచిన 19 సంవత్సరాలలో మేము ఏమి చేశామన్న ప్రశ్న ప్రతిపక్షం వారు మమ్మల్ని వేస్తున్నారు" అని ఆయన అంటూ, తమలోపాలు తమకు తెలుసునని, కొన్ని రంగాలలో యింకా గణనీయమైన కృషి సాగించవుండాలని తాము భావిస్తున్నామని నందా అన్నారు.

కర్వహించవలసిన భారాన్ని, ఎదురవుతున్న అవరోధాలను దృష్టిలో పెట్టుకుంటే సాధించిన విజయాలు ఎట్టివో విదితం కాగలదన్నారు.

"మన అర్థిక విధానంలో విప్లవాత్మకమైన దశలో వున్నాము" అని నందా చెప్పినప్పుడు కొందరు ప్రతిపక్ష సభ్యులు ఏవో వ్యాఖ్యలు చేశారు.

శ్రీ నందా క్రమంగిస్తూ తాము నిర్వహిస్తున్న బంధాలు, ప్రోత్సహిస్తున్నవిప్లవాత్మక కర్యలవంటివి విప్లవమని కొందరు అభిప్రాయపడగారని, తాము విప్లవకారులుగా లేనిచో ఉంటారని చెబుతూ అలాంటివారు విచిత్రమైన ప్రపంచంలో నివసిస్తున్నారోయా అనుకున్నారు.

నేడు జరుగుతున్న సంఘటనలు తాత్కాలిక పరిణామమని దానిని అధిగమించగల శక్తి ప్రజలలో వున్నదని ఆయన చెబుతూ తమ మిత్రులెవరో కాని వారెవరో తెలుసుకొనాలని ప్రజలు అద్భుత చెందుతున్నారని తాను చెప్పదలచ నన్నారు.

బ్యాలెట్ పరిశీలన వెల్లడైనప్పుడు మనం బంధాలు, దౌష్ట్యం ప్రదర్శనలు నిర్వహించేవారు తమదారిలోనుచూసుకొనగలరన్నారు.

ప్రభుత్వ యాజమాన్యానగల గౌహతి పెట్రోల్ శుద్ధి కర్మాగారంలో వచ్చేవారంలో క్రూడ్ ఇంధనం ఉత్పత్తి

కాగలదని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ ఎన్. ఎస్. కాళ్యన వెల్లడించారు.

అనేక విధముల మొదటిది!
పనామా సిగరెట్
హాయిని గొలిపే, సున్నితమైన పొగ నిచ్చుటకు ఏరికోరిన వర్జీనియా పొగాకులతో మిశ్రమించబడిన పనామా లక్షలాది జనుల ఎన్నికకు మొదటిది.

భారతదేశమంతటా అత్యధికంగా అమ్మబడే అతరగతి బ్రాండ్‌లలో పనామా యొక్క స్థానము మొదటిది.

అధికమవుతూన్న ప్రజాదరణతో దేశములో చాలా భాగములందు పనామా అందుకున్న స్థానం ముమ్మాటికీ మొదటిది.

ఈనాడు ప్రాముఖ్యతకు వచ్చిన 20 సిగరెట్లుండే ప్యాకెట్‌ను 30 సంవత్సరాల క్రితమే అమలులోకి తెచ్చుటలో పనామా బ్రాండ్ మొదటిది.

గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
బొంబాయి-56.
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ

1966 నవంబర్ 5 శనివారం
శ్రీ పరాభవనామ సంవత్సరం
ఆశ్వయుజ బహుళ సప్తమి
సప్తమి : సా॥ 4.36 పూర్వమి : రా॥ 10.38
నక్షత్రం : ఉ॥ 7.06 నుంచి 8.39 వరకు

1966 నవంబర్ 6 ఆదివారం
శ్రీ పరాభవనామ సంవత్సరం
ఆశ్వయుజ బహుళ అష్టమి
అష్టమి : సా॥ 3.53 అశ్లేష : రా॥ 9.29
నక్షత్రం : సా॥ 10.40 నుంచి 12.20 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

ఆహార పరిస్థితి

"అన్నమో రామచంద్రా!" అనే ఆర్తనాదం ఎప్పుడు పుట్టిందో మనకు తెలియదు. రామాయణ కాలానికి ముందే క్షామబాధకు తాళలేక కొందరు ఋషులు తుక్కు-మాంసాన్ని తిన్నట్టుగా మన పురాణాలు చెబుతున్నాయి. అతి ప్రాచీన కాలంనుంచీ మన దేశంలో క్షామాలు అప్పుడప్పుడు సంభవిస్తూ వుండేవని దీన్నిబట్టి అనుకోవాలి.

బ్రిటిష్‌వారి పరిపాలనా కాలంలో ఈ క్షామాల సంఖ్యవలె వీటి విస్తృతి కూడా ఎంతగానో పెరిగింది. వారి పరిపాలన మరి కొన్నేళ్ళలో అంతరించనున్నదనగా వంగరాష్ట్రంలో వచ్చిన క్షామం అతి ఘోరమైనట్టిది. దీనిలో లక్షలాది ప్రజలు నికృష్టపు చావు చావవలసి వచ్చింది.

ఈ వంగరాష్ట్ర క్షామం తర్వాత దాని కారణాలను విచారించడానికి ప్రభుత్వం నియమించిన కమిషన్‌వారి నివేదిక ప్రకారం ఆ సంవత్సరం ఆహారధాన్యాలకొరత చాలాకొద్దిపాటిగా మాత్రమే రాష్ట్రం మొత్తానికి ఒక పది, పదిహేను రోజులకు కావలసిన ఆహారధాన్యాలు మాత్రమే అప్పటి కొరత. అయినా, ఒక ఘోర క్షామం తప్పలేదంటే, అది నాటి ప్రభుత్వం అసమర్థతవల్లనే, దాని నిర్లక్ష్యం వల్లనే

ఈ వంగరాష్ట్ర క్షామాన్ని, దీని కారణాలను దృష్టిలో పెట్టుకున్నవారు ఈ గడ్డు సంవత్సరంలో మన భారత ప్రభుత్వం ఎంతి సమర్థంగా వ్యవహరిస్తున్నదో గుర్తించగలుగుతారు నిరుడు దేశం మొత్తం మీదనే అనావృష్టి కారణంగా పైర్లు దెబ్బతిన్నాయి. అర్ధశతాబ్దిలోపల దేశంలో ఇంతటి అనావృష్టి లేదు; ఇంతగా పంట రాలుబడి తగ్గిపోవడమైనా లేదు. ఈ పరిస్థితిలో ప్రభుత్వం ఏమాత్రం ఔదాసీన్యం వహించినా, అసమర్థంగా వ్యవహరించినా వంగరాష్ట్ర క్షామాన్ని పోలింది పెక్కు రాష్ట్రాలను రుద్ర భూములకింద మార్చివేసి వుండేది కాదా?

ఆహార పరిస్థితిని ఎదుర్కొనడంలో జరుగుతున్న ఏవో కొద్ది కొద్ది లోపాలను పురస్కరించుకొని, కేంద్ర ప్రభుత్వాన్ని, ప్రత్యేకించి కేంద్ర ఆహార మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం గారిని, ప్రస్తుతం లోకసభలో తీవ్రంగా విమర్శిస్తున్న ప్రతిపక్ష సభ్యులు ఒక ఘోర విపత్తు నుంచి మన జాతి ప్రస్తుతం ప్రాణాలతో బయటపడగలుగుతున్నదనే విషయాన్ని గుర్తించడం లేదనే చెప్పాలి.

సకాలంలో అమెరికా మనకు ఉదారంగా సహాయపడి వుండకపోతే, మన ప్రభుత్వం ఏమి చేసినా ప్రమాదం తప్పేది కాదు. అందువల్ల అమెరికాకు ఈ సందర్భంలో మనం కృతజ్ఞతను వెల్లడించాలి. మన ఓడరేవులలోని కూలీలు, మన రైల్వే కార్మికులు మొదలగువారు పూర్తిగా సహకరించి వుండకపోయినా ప్రమాదం తప్పేది కాదు. వీరికి కూడా మన కృతజ్ఞత వెల్లడించుకోవాలి.

ఇప్పటికైనా ప్రమాదంనుంచి మనం పూర్తిగా బయటపడినట్టు చెప్పలేము. వచ్చే కొన్ని నెలలు గడ్డు నెలలే. అందువల్ల యథాప్రకారం మెలకువతోనే వ్యవహరించాలి. ఓడరేవుల నుంచి రాష్ట్రాలకు, ఒక రాష్ట్రం నుంచి మరొక రాష్ట్రానికి రవాణా సౌకర్యాలకు అంతరాయం రాకుండా చూచుకోవాలి; సమ్మెలు, బంద్‌లు జరగకుండా చూచుకోవాలి. లేకపోతే విషమ పరిణామాలు తప్పవు.

మరొక విజయం

విఘ్నాలు వచ్చినా వాటిని పాటించక, విజయాన్ని సాధించడం ధీర లక్షణం. ఈ ధీరగుణం పుష్కలంగా వున్నందునే శ్రీ మిహిర్ సేన్ మరొక ఘన విజయాన్ని సాధించగలిగాడు. ఆయన విజయ పరంపరలో సరికొత్తది— పెనామా కాల్వపై సాధించినట్టిది.

బ్రిటిష్ ఛానల్‌ను ఈదినప్పటి నుంచి ఆయన అనేక విజయాలు సాధించాడు. పాక్ జలసంధి, జిబ్రాల్టర్ జలసంధి, బాస్ఫరస్ జలసంధి మొదలైన వాటిని ఆయన అవలీలగా ఈదాడు. ఈ సందర్భంలో ఆయన అనేక అవరోధాలను ఎదుర్కొనక పోలేదు. ఒకసారి ఆయన పార్క్ చేసిన నోటిలో పడేవాడే. మరొకసారి మొసలి ఆయనను ఎత్తుకు పోయేదే. అయినా, ధీరుడు కాబట్టి ఎన్ని అడ్డంకులు వచ్చినా లెక్కచేయకుండా ఆయన ఎప్పటి కప్పుడు విజయాన్ని సాధిస్తున్నాడు. కొత్త విజయం కోసం ఉరుకులెత్తుతున్నాడు.

మొన్న ఆయన ఈదిన పెనామా కాల్వలో సుడిగుండాలెక్కువ; ఆ కాల్వ మొసళ్లకు పెట్టింది పేరు. అయినా, లక్ష్యసాధనదీక్ష వహించిన మిహిర్ సేన్‌కు ఇవేమీ అడ్డుకాలేదు. మొదట పన్నెండు మైళ్లు ఈదేసరికి ఆయనకు కడుపునొప్పి వచ్చింది. తప్పనిసరిగా ఆరోజుకు ప్రయత్నాన్ని విరమించవలసివచ్చింది. కాని, "ప్రారబ్ధార్థము లుజ్జగింపరు సుమీ ప్రజ్ఞానిధులే" అని భర్తృహరి అన్నట్టు, అవిఘ్నాన్ని శ్రీ మిహిర్ సేన్ లెక్కచేయకుండా తన ప్రయత్నాన్ని కొనసాగించాడు; విజయలక్ష్మిని చేబట్టాడు.

శ్రీ మిహిర్ సేన్ భారతీయ కీర్తి ప్రతిష్ఠలను యినుమడింపజేశాడు. ఆయనకు బిరుదు నిచ్చి సత్కరించాలని ఇండియా ప్రభుత్వం యోచిస్తున్నట్టు వార్తలు వచ్చాయి. ఈ సన్మానానికి ఆయన సర్వవిధాల అర్హుడు.

హృదయ కవాటాలు

"హృదయ కవాటం" అనే ప్రయోగం మన ప్రాచీన కావ్యాలలో వున్నదో, లేదో జ్ఞప్తిలేదుగాని, ఆధునికులు దీన్ని ప్రయోగిస్తూ వుంటారు. కొందరు దీని బహువచన రూపాన్ని ప్రయోగించడం కూడా కద్దు.

అయితే, హృదయానికి ఎన్ని కవాటాలున్నవో వీరు లెక్క తేల్చి చెప్పరు. మన ఆయుర్వేద గ్రంథాలు మాత్రం ఈ విషయంలో సందేహానికి ఆస్కారం లేకుండా చేశాయి. గుండెను అని ఒక ఇంటితో పోల్చాయి. ఆ ఇంటికి తొమ్మిది ద్వారబంధాలున్నాయని చెప్పాయి. పూర్వకాలంలో ఒక్కొక్క ద్వారబంధానికి ఒక్కొక కవాటమే వుండేది కాబట్టి, హృదయ కవాటాల సంఖ్య తొమ్మిది అని తీర్మానించుకోవచ్చు.

హృదయ కోశాన్ని గురించి ఆయుర్వేద గ్రంథాలు పేర్కొన్న విశేషాలను మరికొన్నింటిని కూడా ప్రస్తుతం ఢిల్లీలో జరుగుతున్న అంతర్జాతీయ గోష్ఠిలో— ఇది హృదయ కోశానికి సంబంధించిన రుగ్మతల విషయమై కొనసాగుతున్న గోష్ఠి— డాక్టర్ ఆర్. జె. వకీల్ తెలియజేశారు. ఆయన తెలిపిన ఇతర విశేషాలు జోలికి పోకుండా హృదయ కవాటాల లోపలనే మనం ఆగిపోదాము.

తొమ్మిది ద్వారబంధాలు, తొమ్మిది కవాటాలు కాక, అవి తొంభై, ఇవి తొంభై వున్నా చాలినన్ని కావేమో! ప్రేమ, విద్వేషం, ఆశ, నిరాశ, సంతోషం, దుఃఖం, శాంతం, క్రోధం, స్వార్థం, త్యాగం, లోభం, దాతృత్వం— ఈ విధంగా వేలాది గుణాలు గుణాలు తమ తమ ప్రకృతిని బట్టి దేవతారూపంలోనో, రాక్షసరూపంలోనే మన హృదయ మందిరంలోకి ప్రవేశిస్తూ వుంటాయి; దానినుంచి నిష్క్రమిస్తూ వుంటాయి. వాటి ప్రవేశ నిష్క్రమణాలకు ఎనిమిది ద్వారాలు సరిపోతాయా? వాటి ప్రవేశ నిష్క్రమణలను కంట్రోల్ చేయాలంటే ఎనిమిది కవాటాలైనా సరిపోతాయా?

హృదయ ద్వారాల సంఖ్యను, దాన్ని బట్టి హృదయ కవాటాల సంఖ్యను నిర్ణయించిన మన వైద్యులకంటె వాటి సంఖ్యను ఊహకు విడిచి పెట్టిన మన కవులే ఎక్కువ విజ్ఞులేమో!

రాజకీయరంగంలో ఢిల్లీపై వాషింగ్టన్ ఒత్తిడి

ఇండియాపై అమెరికా ఒత్తిడులు నానాటికి పెరుగుతున్నాయి. ఇక విదేశాలకు ఆహారధాన్యాల సప్లయిని అమెరికా తగ్గిస్తే ఆశ్చర్యపడక్కరలేదు. అందువల్లనే, విదేశాలకు ఆహారధాన్యాల సప్లయిని తగ్గిస్తూ అమెరికా ప్రతినిధుల సభ తీర్మానించింది. ఇండియాకు, క్యూబాతో వాణిజ్యంచేసే దేశాలకు ఆహారధాన్యాల సప్లయి తగ్గించే ఉద్దేశ్యంతోనే ఇది జరిగినదనడం నిస్సందేహం.

అమెరికా కాంగ్రెసు సభ్యులు ఇండియా పరిస్థితిని అసంగతమైన చేసుకొనకపోవడం వల్ల పరిస్థితులు విచారం వెలిబుచ్చుతున్నాడు.

ఎన్నికల సంవత్సరంలో ఆహారధాన్యాల సప్లయిపై అమెరికా వరతులకు అంగీకరించడం అధికార పక్షానికి ఆత్మహత్యా సదృశమే కాగలదు. అమెరికా కాంగ్రెసు చట్టానికి అనుగుణంగా వ్యవహరించ దలచుకుంటే క్యూబాతో వ్యాపారాన్ని ఇండియా కట్టి పెట్టాలి.

అమెరికా కాంగ్రెసుకు చెందిన ఉభయసభల సభ్యులు క్యూబాకు సంబంధించినట్లాజలను మార్చడానికి అవకాశం కలదని ఆశించబడుతున్నది. ఆహారధాన్యాల సప్లయి విషయంపై ప్రెసిడెంట్ జాన్సన్ స్వయంగా ఏదో చేయవచ్చు.

రూపాయి విలువను తగ్గించడం ద్వారాను ఎగుమతులను సుకరం చేయడంద్వారాను ఇండియా ప్రభుత్వం తీసుకున్న చర్యలు అమెరికాను కొంతలో కొంత ప్రోత్సహించాయి.

ఢిల్లీలో కనిపిస్తున్న వాస్తవిక ధోరణుల వల్ల ఆశాభంగం పొందిన కొందరుఅమెరికన్ ఉన్నతాధికారుల నిందికపై ఆధారపడే అమెరికా అలాంటి నిర్ణయం తీసుకుని వుండవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు. ఢిల్లీ మితవాదం వైపు మొగ్గగం దనికూడా అమెరికా ఆశించింది. వాషింగ్టన్ నుంచి ఆహారధాన్యాల నౌకలు ఇండియాకు బయలుదేరేముందు అమెరికా ప్రభుత్వం ఇండియా ప్రభుత్వంపై తీసుకువచ్చిన ఒత్తిడి ఢిల్లీలో పరిశీలకుల జ్ఞానకం చేస్తున్నారు.

ఆందోళన కరమైన వార్తలు

ఇప్పుడు అమెరికా నుంచి వస్తున్న వార్తలు ఆందోళనకరంగా వున్నాయి. ఇండియాలో అధికాహారోత్పత్తికి జరుగుతున్న కృషి అమెరికా అధికారులకు సంతృప్తి కలిగించలేదట. అంతేకాక, ఇండియాలో ఎక్కువుల ప్యాకర్లకు స్థావరాలలో జరుగుతున్న జాప్యం కూడా వారికి అసంతృప్తి కలిగిస్తున్నదట.

ఈ విషయంలో కొంత విజం లేకపోలేదు. భారతీయ ప్రభుత్వ యంత్రాంగం ప్రవర్తనంలో అప్పుడప్పుడు కొన్నిసార్లు చెప్పలేక. అంతేకాక, అది ఇటీవల అభివృద్ధి చెందిన లక్షణాలు కూడా ఏమీ లేవు.

అయినా, ఇండియా ప్రభుత్వం సాధించిన అభివృద్ధిని ఒక "స్కూలు పిల్లవాని ప్రోగ్రెస్ రికార్డు వలె విశ్లేషించడం సమంజసంకాదు మరి అమెరికన్లు ఇండియాకు ఇలాంటి పరీక్షలు పెడితే,

శ్రీ ప్రకాష్‌చంద్ర

వారివల్ల భారతీయుల వైఖరి పూర్తిగా మారిపోతుంది.

ఇండియా ఎంతగా ప్రోత్సాహాలు కల్పిస్తున్నప్పటికీ, అమెరికన్ పెట్టుబడిదారు భారతీయ పరిశ్రమలలో పెట్టుబడి పెట్టడానికి పెద్దగా ముందుకు రావడంలేదు.

దౌత్యనిపుణుని వ్యాఖ్య

ఒక పాశ్చాత్య దౌత్యనిపుణుడు ఇలా వ్యాఖ్యానించాడు:

"వచ్చే జనరల్ ఎన్నికలలో పరిస్థితి స్పష్టమైన తర్వాతగాని భారతీయ పరిశ్రమలలో డబ్బును పెట్టరాదన్నది అమెరికన్ పారిశ్రామికవేత్తల అభిప్రాయం. ఇంతకూ తమ సొమ్మును ఎప్పుడు, ఎలా వుపయోగించాలన్నది అమెరికన్‌ల యిష్టమే కదా!"

అయితే, ఈ వైఖరివల్ల ఇండియా ప్రభుత్వానికి తాను కల్పిస్తున్న రాజకీయమైన చిక్కులను గురించి అమెరికా కాంగ్రెసు పట్టుణ గాని, పారిశ్రామికవేత్తలు గాని గుర్తించారా?

ఈ పరిస్థితిని ఒక వామపక్ష నాయకుడు ఇలా వ్యాఖ్యానించాడు

"ఇండియాతో ప్రయోగాలు జరపాలని అమెరికన్ నాయకులు ప్రయత్నిస్తున్నట్టున్నారు. ఆసియాలో తమ విధానాలను భారతీయులు బలపరచాలన్నది అమెరికన్‌ల అభిప్రాయమైనట్టు కనిపిస్తున్నది."

ఇండియా కూడా దక్షిణ కొరియా, దక్షిణ వియత్నామ్, ఫిలిప్పీన్స్, థాయిలాండ్‌ల వలె వుండాలని ప్రెసిడెంట్ జాన్సన్ కోరుతున్నదన్న అనుమానం ఢిల్లీలో చాలా మందికి వుంది. ఇండియా అనుసరిస్తున్న స్వతంత్ర అలీన విధానాలు అమెరికా విదేశాంగ శాఖ, రక్షణ శాఖ వ్యవసాయశాఖలలోని అధికారులకు అసంతృప్తి కలిగిస్తున్నట్టున్నది.

అమెరికా చేస్తున్న సహాయానికి బదులుగా దక్షిణ ఆసియాలో ఇండియా కమ్యూనిస్టు వ్యతిరేక రాజ్యంగా ప్రముఖపాత్ర వహించాలన్నది కొందరు అమెరికా విదేశాంగ శాఖాధికారుల అభిప్రాయం. ప్రతి దేశం కూడా మరొక దేశానికి సహాయం చేసేముందు తన ప్రయోజనాలను గురించి ఆలోచించుకొనడం సహజం. కాగా, "ఇప్పటికే చేసింది చాలు!" అని అమెరికాకు ఢిల్లీ చెప్పవలసిన సమయం ఆసన్నమైనది.

తనఆర్థికాభివృద్ధికి ఇండియా విదేశ సహాయం తీసుకొనవలసిన దని ఢిల్లీలో ఎవ్వరూ యోచించడం లేదు. మనం అమెరికన్‌లనుంచి తీసుకుంటున్న ఆర్థిక సహాయం విషయంలో సంతృప్తి పడకిరాదు.

అమెరికా ఒత్తిడి కేవలం ఆహార, ఆర్థిక సహాయాలకే పరిమితం కాలేదు. ఇండియాపట్ల అమెరికా వైఖరి విషయంలో పాకిస్తాన్ కూడా ప్రముఖ పాత్రవహిస్తున్నది. ఇండియా రక్షణ బడ్జెట్టును, సైనిక బలాన్ను తగ్గించుకోవాలని అమెరికన్ విధాన కర్తలకు అభిప్రాయం.

ఇండియా తన రక్షణ బడ్జెట్టును తగ్గించుకొనబోదని వాషింగ్టన్‌లోని ఇండియా రాయబారి శ్రీ వి. కె. కృష్ణమేనన్ ఇటీవల అమెరికన్ అధికారులకు తెగవేసి చెప్పాడు. ఇండియా తన సైన్యాన్ని కేవలం ప్రదర్శనకోసం, బెదరించడం కోసం నిర్వహించడం లేదని, తనపై కత్తి గట్టిన రెండు దేశాలనుంచి వచ్చే ప్రమాదాన్ని ఎదుర్కొనడానికే అది సైన్యాన్ని నిర్వహిస్తున్నదని ఆయన పేర్కొన్నాడు.

దేశబంధు చిత్తరంజన్ దాసు: మన స్వాతంత్ర్యోద్యమంలో ఆయన కీలక పాత్ర

ప్రజలకు జ్ఞానశక్తి చాలా తక్కువ, కాని మన స్వాతంత్ర్యోద్యమంలో ప్రముఖ పాత్ర వహించిన దేశబంధు చిత్తరంజన్ దాసు వంటి యోధాగ్రేసరులను విస్మరిస్తే అంతకంటె లజ్జాకరమైన విషయం వుండదు.

1920-22 ప్రాంతంలో మహాత్మా గాంధీ మన దేశంలో అహింసాత్మకమైన సహాయ నిరాకరణోద్యమాన్ని నిర్వహించారు. మన స్వాతంత్ర్యోద్యమంలో ఇది ముఖ్యమైన ఘట్టం. ఇదే నిజమైన స్వాతంత్ర్య పోరాట ప్రారంభం కూడా.

అప్పుడు దేశంలో హేమాహేమీ లెందరో వుండేవారు. వారిలో గాంధీజీ అగ్రేసరుల నడంలో సందేహంలేదు. మిగిలిన వారిలో సి. ఆర్. దాసు, మోతీలాల్ నెహ్రూ, హకీం అజ్మల్‌ఖాన్, మహమ్మదలీ, లజపతిరాయ్ మొదలైనవారు ముఖ్యులు. వారందరికీ గాంధీజీ పట్ల అభిమానమే, అయితే, అవసరమైతే గాంధీజీకి అభిమానే. అయినా, ఆయన గాంధీజీకి ప్రక్కతాళం వేసేవారు కాదు. గాంధీజీతో అభిప్రాయ భేదం ఏర్పడినప్పుడు, ఆయన ప్రారంభించిన సహాయ నిరాకరణోద్యమం విరమించబడి నప్పుడు. దాసు, నెహ్రూ విద్దరు కాంగ్రెసులోనే స్వరాజ్య పార్టీని స్థాపించారు.

శ్రీ మోతీలాల్ నెహ్రూ కేంద్ర శాసన సభలో స్వరాజ్యపార్టీ నాయకుడుగా వుంటగా, శ్రీ చిత్తరంజన్ బెంగాల్ శాసనసభలో ఆ పార్టీ నాయకుడుగా వుండి, అప్పటి ద్వంద్వ ప్రభుత్వాన్ని సాగకుండా చేశారు. ఇందు నిమిత్తం ఆయన హిందూ-ముస్లిం సమైక్యాన్ని సాధించారు. దాన్నే "బెంగాల్ పాక్టు" అంటారు. ఈ ఒప్పందం ప్రాతిపదికగా దేశవ్యాప్తంగా ఒకటిరెండు జరిగితే, దేశవిభజనకు అవకాశమే వుండేదికాదు. కాని, బెంగాల్ పాక్టు 1923లో జరిగిన కాకినాడ కాంగ్రెసులో ఓడింపబడింది.

కార్మిక వర్గాన్ని సంఘటితపరచవలసిన అవసరాన్ని శ్రీ మోతీలాల్‌కు వలెనే శ్రీ సి. ఆర్. దాసుకు పరుగు తెలుసు అందువల్లనే, ఆయన ఒకసారి అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు సమావేశపు అధ్యక్షత వహించి, "స్వరాజ్యం మాదికి 98 పంకుల ప్రజలకు లభ్యం కావాలన్నారు. అంటే దోపిడీదారుల స్థానం లేని సమసమాజ నిర్మాణాన్ని ఆయన ఒక్క దారన్నమాట ఈ వివాదాన్ని మొత్తం భారత ప్రజానీకం హర్షించింది.

ఆవేశపరుడైనా, కార్యవాది

శ్రీ దాసు ఆవేశపరుడు. అందువల్ల ఒక్కొక్కప్పుడు గాంధీజీకి అయిష్టం కలిగించే పనులను ఆయన చేసేవారు. ఒకటి బెంగాలీ దేశభక్తుడు గోపీనాథ్‌సాహా హింసాయుత చర్యలను తాను ఆమోదించకపోయినప్పటికీ, ఆయన దేశభక్తిని హర్షిస్తున్నామని కాంగ్రెసు ఒక ప్రకటన చేయాలని శ్రీ సి. ఆర్. దాసు ప్రతిపాదించి, అందుకు గాంధీజీ రోషించక పోయేసరికి ఆయనతోవివాదపడ్డారు.

ఆయన ఆవేశపరుడైనా, వాస్తవికవాది కూడా. పరీద్‌పూర్‌లో జరిగిన బెంగాల్ రాజకీయ మహాసభకు అధ్యక్షత వహించినప్పుడు ఆయన బ్రిటిష్ ప్రభుత్వానికి శాంతి ప్రతిపాదన చేశారు. కాని, అప్పటి ఇండియా మంత్రిలార్డ్ బిర్కెన్ హెడ్ ఈప్రతిపాదనను తన సహజమైనసామ్రాజ్యవాదధోరణిలో తిరస్కరించాడు.

1925 జూన్ 16వ తేదీన శ్రీ సి. ఆర్. దాసు డార్జిలింగ్‌లో అకస్మికంగా మరణించారు. ఆయన భౌతికకాయాన్ని కలకత్తా తీసుకువచ్చినప్పుడు దాదాపు పదిలక్షలమంది శోకసంతప్త హృదయాలతో అశ్రుతర్పణం కావించారు.

ఆయన శక్తియుక్తులను—సర్వస్వాన్ని ప్రజలకు సమర్పించారు. అరోజునే గాంధీజీ అన్నారు. "దేశబంధు మరణించాడు, దేశబంధు చిరకాలం వర్ధిల్లుగాక!"

మన స్వాతంత్ర్యోద్యమ చరిత్రనే తిరగ్రాసి చేసిన ఈ మహామహుని మనం మరువకుండుము గాక!

వార్తల లోనివ్యక్తి

కామన్వెల్త్ సెక్రటరీ-జనరల్
శ్రీ ఆర్నాల్డ్ స్మిత్

ప్రస్తుతం ఢిల్లీలో వున్న కామన్వెల్త్ సెక్రటరీ-జనరల్ శ్రీ ఆర్నాల్డ్ స్మిత్ బహుముఖ ప్రజ్ఞావంతుడు. ఆయన దౌత్యనీతి నిపుణుడు, పత్రికారచయిత, రాజకీయ చిత్రపటల్ ఉద్యోగి. శ్రీ స్మిత్ 25 సంవత్సరాల పాటు కెనడా విదేశాంగ శాఖలో పనిచేశాడు.

ఆయన వివిధ మన స్తత్వాలు, వివిధాభిప్రాయాలుగల వ్యక్తులతో సంబంధం నెరుపుతూ రాగలడు. ఆయనకు బేస్‌బాల్ అన్నా, క్రికెట్ అన్నా యిష్టం. వాటిలో ఆయన ప్రవీణుడు కూడా. ఆయనకు గల ఈ "స్పోర్టి స్పిరిట్" ఆయనను కామన్వెల్త్ ప్రధాన కార్యదర్శి పదవికి అర్హుని చేసింది.

శ్రీ స్మిత్‌కు చాలా మంది ఆఫ్రికన్ నాయకులతో సన్నిహిత పరిచయం వుంది.

శ్రీ స్మిత్ కామన్‌వెల్త్‌కు ఇప్పటికే పరిగణనీయమైన సేవ చేశాడు. మొదటి సంవత్సరం కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశం జాతి వివక్షపై వెలువడిన సంయుక్త ప్రకటనను రూపొందించింది ఆయనే. ఆ ప్రకటన ముసాయిదాపై ప్రధానులవద్ద ఏకాభిప్రాయం ఖరారయినప్పుడు శ్రీ స్మిత్ సూచించిన పదజాలం వారికి నచ్చింది.

శ్రీ స్మిత్ 1915లో కెనడాలోని టొరంటోలో జన్మించాడు. ఆయన కెనడా, ఫ్రాన్స్, బ్రిటన్‌లలో విద్యాభ్యాసం చేశాడు. 1942 లో కెనడా విదేశాంగ శాఖలో చేరక పూర్వం ఆయన ఎస్కాలియా యూనివర్సిటీలో బ్రిటిష్ లిటరేచర్ కొంతకాలం బోధించేవారు. తర్వాత ఆయన టొరంటోలోని బ్రిటిష్ దౌత్యకార్యాలయంలో పత్రికా సలహాదారుగా పనిచేశారు. కొంతకాలం కెనడియన్ అంతర్జాతీయ సంఘంలో ఆయన సభ్యుడు ఈనవ భద్రతా సంఘంలో కెనెడియన్ ప్రతినిధి.

అనేక జాతులు, మతాలు వున్న "వంద ఊళ్ళ కషాయం" వంటి కామన్‌వెల్త్ సెక్రటేరియట్‌కు ప్రధాన కార్యదర్శిగా ఆ సంస్థను తీర్చిదిద్దే బాధ్యత ఆయనకు అప్పగించబడింది. ఈ బాధ్యతను సమర్థంగా నిర్వహించగల విశ్వాసీకుడని ఆర్నాల్డ్ స్మిత్ ఇదివరకే పేరు తెచ్చుకున్నాడు.

ఆజానుబాహువైన ఆర్నాల్డ్ స్మిత్ వయస్సు ఇప్పుడు 51 సంవత్సరాలు.

— టి

పత్రికాలోకనం

తరతరాల సాలాకాలు పనిచేసే తీరు

టెలిగ్రాఫ్ టెలిఫోన్ లైనులు తరచుగా పనిచేసేస్థితిలో లేకపోతున్నాయి. 25 రోజులు కాని లేక నెల రోజులుగాని టెలిగ్రాఫ్ లైను పనిచేసే స్థితిలోలేకుండా వుంటుందని అనుకొంటున్నారు. టెలిఫోన్‌లకు సంబంధించి కనీసం వరకు డయల్‌టోనైనా గంటల కొలది సమాధానం వుండదు. హిల్‌కాలనీలో టెలిఫోన్, టెలిగ్రాఫ్ వర్కేసులు సామర్థ్యంగా పనిచేయడంలేదు. పౌరులు పెక్కు ఇబ్బందులకు లోనవుతున్నారు. సముచిత రీతిగా వర్కేసును అభివృద్ధి చేయవలసినదిగా అధికారులను కోరుతున్నాను.

నిహెచ్. మల్యాద్రిరావు,
నాగార్జునసాగర్.

పిల్లపాడుకు విద్యుచ్ఛక్తి

గుంటూరుకు సుమారు మూడు మైళ్ళ దూరాన వత్తైవవల్లి రోడ్డుపై గల పల్లపాడుకు పరిసరాలలో విద్యుచ్ఛక్తి లైను వున్నప్పటికీ నేటి వరకు ఆ గ్రామంలో మాత్రం విద్యుచ్ఛక్తి సౌకర్యం లేకపోవడం ఆశ్చర్యం.

ఇటీవల పల్లపాడుకు సమీపాన పాలిటెక్నిక్ కాలేజి, లయోలా పబ్లిక్ స్కూల్ ఏర్పాటయినందున అనేక మంది విద్యార్థులు, సిబ్బంది పల్లపాడులో వుండదలచినవారు కూడా ఆ గ్రామం ప్రజలతోపాటు విద్యుచ్ఛక్తి సౌకర్యం లేక అనేక ఇబ్బందులకు లోనవుతున్నారు.

దినదినాభివృద్ధి పొందుతూ, కొద్ది కాలంలోనే గుంటూరులో కలవనున్న పల్లపాడుకు తక్షణమే విద్యుచ్ఛక్తి సౌకర్యం కలిగించవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వం వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

తమిరిశ రామాచార్యులు,
ప్రధాన కార్యదర్శి,
జిల్లా భారతీయ జనసంఘం, తెనాలి.

ఆందోళన : 'బంద్'

ఈ నెల రెండవ తేదీన విజయవాడలో కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన "బంద్" సందర్భంలో పోలీసుల సరైన జాగ్రత్తలు తీసుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా శాంతిభద్రతలను కాపాడారు. ఆ సందర్భంగా జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ టి. పొన్నయ్య, స్థానిక పోలీసు అధికారుల కృషి ప్రశంసనీయం. ఈ పరిస్థితిని గూండాలు తమ చేతిలోకి తీసుకొనడానికి చేసిన ప్రయత్నం పోలీసు అధికారుల సమక్షంలో నిరోధించ గలిగారు.

వాస్తవ పరిస్థితి ఇలా వుంటే, "బంద్" జయప్రదమైనట్టు కమ్యూనిస్టులు చెప్పుకుంటున్నారు. ఆంధ్రుల వాంఛనీయమైన ఉక్కు ఫ్యాక్టరీ కోసం ప్రజలు చేస్తున్న ఆందోళనకో "బంద్"ను కూడా కలిపి "వాపును చూచి బలువు"గా కమ్యూనిస్టులు భ్రమిస్తున్నారు. కమ్యూనిస్టుల ధోరణి చూస్తే "గాలికి పోయే పేలింది పృష్ఠార్థ్రజమన్నట్లు" అన్నట్లుగా వున్నది. ఉక్కు ఫ్యాక్టరీకోసం ఆంధ్రలో జరుగుతున్న ఆందోళనను చూచి అది తమ బలుపుగా కమ్యూనిస్టులు భ్రమిస్తే, వారికి త్వరలోనే జ్ఞానోదయం తప్పదు.

వై. వి. రాఘవరావు,
ప్రధాన కార్యదర్శి,
సీపీఐ కాంగ్రెసు కమిటీ, విజయవాడ.

దాళ్వాపంటకు నీరు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుంటూరు, కృష్ణాజిల్లాలలో దాళ్వా సాగుకు నీరు ఇచ్చే ప్రాంతాలను ముందుగా ప్రకటిస్తే రైతులు ముందు నుంచి తమ చేలకు దాళ్వావిషయమై పర్యవసానాలు కొంటారు. అలవ్యంగా ప్రకటిస్తే రైతులు అనేక కష్టనష్టాలకు గురవుతారు. ఈ విషయం గమనించి వెంటనే ప్రభుత్వం నీరు ఎప్పుడు వదిలేది తెలియచేయవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

దేవభక్తుని బుచ్చిరావు,
అధ్యక్షుడు, సంఘటిత సమితి,
రేపల్లె, గుంటూరు జిల్లా.

పిత్తం దారు

"భద్రత"

గౌరవప్రదమైన పరిష్కారానికి హానోయ్ అంగీకరించగలవరకు...

వియత్నాం యుద్ధం కొనసాగగలదని పారిస్‌లో అవెరెల్ హారిమన్ హెచ్చరిక

పారిస్, నవంబర్ 4—

గౌరవప్రదమైన, శాంతియుతమైన ఒప్పందానికి రావడం తమకు శ్రేయస్కరమని, విషయాన్ని హానోయ్ ప్రభుత్వం గుర్తించే వరకు వియత్నాం యుద్ధం కొనసాగగలదని విన్న ఇక్కడ ప్రెసిడెంట్ జాన్సన్ ప్రత్యేక దూత శ్రీ అవెరెల్ హారిమన్ ప్రకటించారు.

ఉత్తర వియత్నాంపై వైమానిక దాడులు తక్షణం గాని, తుదముట్టే విధంగా గాని నిలిపివేసే తలంపుగాని అమెరికాకు లేదని ఆయన వ్యక్తం చేశారు.

దక్షిణ వియత్నాంలోని 150 లక్షల మంది ప్రజలు ఇతరుల జోక్యం లేకుండా తమ భవితవ్యాన్ని నిర్ణయించుకొనడానికి అవకాశాన్ని కల్పించడం అమెరికా ప్రధాన లక్ష్యమని, దాని సాధనకు తాము దృఢ సంకల్పులమై వున్నామని శ్రీ హారిమన్ పేర్కొన్నారు.

ఫ్రెంచి విదేశాంగ మంత్రి మౌరిస్ షూమాన్‌తో సంభాషణలు జరిపిన తర్వాత శ్రీ హారిమన్ ఈ ప్రకటన చేశారు.

అయితే ఇక్కడ ఉత్తర అట్లాంటిక్ రక్షణ వ్యవస్థ కార్యక్రమంలో పాల్గొనడానికి

యూనివర్సిటీ సవరణ చట్టం పరిశీలనకు విద్యావేత్తల సంఘం

—ముఖ్యమంత్రికి అధ్యాపకుల విజ్ఞప్తి

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి) హైదరాబాద్ నవంబర్ 3—

యూనివర్సిటీ కొత్త చట్టాన్ని పరిశీలించి తగు సవరణలను విపారనులు చేయడానికి విద్యావేత్తల సంఘాన్ని ఏర్పాటు చేయవలసిందిగా అనుబంధ కళాశాలల అధ్యాపక సంఘం నేడు ముఖ్యమంత్రిని కోరింది

ఈ సంఘంలో రాష్ట్రంలోని మూడు యూనివర్సిటీల ప్రతినిధులు శాసనసభ్యులు అనుబంధ కళాశాలల ప్రతినిధులు వుండాలని కూడా వారు కోరారు

అనుబంధ కళాశాలల అధ్యాపకుల సంఘం అధ్యక్షుడు శ్రీ సి మదర్సన్ విన్న త్రాత్రి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని కలుసుకొని సవరించబడిన యూనివర్సిటీ చట్టం ఈ సమస్యపై ప్రస్తుతం జరుగుతున్న ఉద్యమంపై తమ సంఘం అభిప్రాయాలను వివరించారు

యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని గౌరవించి ఈ విషయంలో మిగతా దేశానికి అగ్రగామి కావలసిందిగా అయన రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు

ముఖ్యమంత్రి శ్రీ సుదర్శన్ చెప్పిన విషయాలకు ఓర్మితో వున్నారని యూనివర్సిటీలో స్తుత పరిస్థితిని మెరుగుపరచడానికి దారి తీయగల సూచనలవల్ల హర్షం వెలిబుచ్చారని తెలియచేస్తున్నది

పేతనాల స్కేళ్ళపంటి విధ సమస్యలపై అధ్యాపకుల సంఘం అభిప్రాయాలను వివరిస్తూ సమగ్రమైన మెమొరాండంను ముఖ్యమంత్రికి శ్రీ సుదర్శన్ అందజేసినట్టు తెలుస్తున్నది

నిరాహారదీక్షకు ఉస్మానియా విద్యార్థుల నిర్ణయం

హైదరాబాద్ నవంబర్ 3— యూనివర్సిటీ స్వయం ప్రతిపత్తితో సహా తమ పదకొండు కోర్కెల సాధనకు రేపటినుంచి జట్టుకు జట్టుగా నిరాహార దీక్షకు జరపడానికి ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు నేటి రాత్రి నిర్ణయించారు

"ఆందోళనలకు కాంగ్రెసువాదులే బాధ్యులు"

లోకసభలో శ్రీ కృపలానీ, హుమయూన్ కబీర్‌ల విమర్శ

న్యూఢిల్లీ నవంబర్ 3— ఇందిరా గాంధి ప్రభుత్వంపై లోకసభలో అవిశ్వాసం ప్రతిపాదించిన తీర్మానంపై ఇద్దరు మాజీ కాంగ్రెసువాదులు శ్రీ జె బి కృపలానీ శ్రీ హుమాయూన్ కబీర్‌లు ప్రసంగిస్తూ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు

కాంగ్రెసువాదులు రాష్ట్రాలమధ్య ప్రజల మధ్య ఆందోళనను రెచ్చగొడుతున్నారని శ్రీ కృపలానీ ఆరోపించగా కాంగ్రెసు ప్రభుత్వం దమనవిధానాలతో పరిపాలనను కొనసాగిస్తున్నారని శ్రీ హుమాయూన్‌కబీర్ విమర్శించారు

నాయకత్వంలో నైతిక విలువలు పతనమైపోయినవని ఉన్నతస్థాయిలో కూడా అవినీతి ప్రబలినదని అయన అన్నారు కొద్దివారాల క్రితం కాంగ్రెసు పార్టి నుంచి రాజీనామా చేసినప్పటి నుంచి లోకసభలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా శ్రీ కబీర్ ప్రసంగించడం ఇదే ప్రథమం

ఆంధ్ర మహారాష్ట్ర మైసూరు రాష్ట్రాలలో ఆందోళనకు ముఖ్యమంత్రులు కాంగ్రెసు వాదులు బాధ్యులని శ్రీ కృపలానీ విమర్శించారు

ఆందోళన విషయంలో ప్రతిపక్షాలను విమర్శించే మాటు కాంగ్రెసు వాదులు మరింత జాగరూకతతో వుండాలని అయన అన్నారు

పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లో ఉత్పన్నమైన కొన్ని సమస్యలను పరిష్కరించడానికి తీసుకొనవలసిన చర్యలను గురించి హోంమంత్రి శ్రీ పి. సుబ్రహ్మణ్యం వివరించారు,

విరక్తరాస్యత విర్మూలనపై గోష్ఠి

హైదరాబాద్‌లో నేడే ప్రారంభం

హైదరాబాద్, నవంబర్ 3— సాంఘిక కార్యకర్తల మండలి నేడుపైన పలుకాలపు ప్రసంగ కార్యక్రమ సమితి తోడ్పాటు, విరక్తరాస్యత విర్మూలనపై గోష్ఠిని ఆంధ్ర మహిళా సభలో నవంబర్ నాలుగవ తేదీ సాయంత్రం 5.30 గంటలకు ప్రారంభిస్తారు.

ఈ గోష్ఠికి బొంబాయి వైస్ ఛాన్సలర్ శ్రీ పి. వి. గజేంద్రగడ్కర్ ప్రారంభోత్సవం చేస్తారు. ముఖ్యమంత్రి శ్రీ జె. బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహిస్తారు.

ఏడవ తేదీ ఉదయం 10.30 గంటలకు రాష్ట్ర విద్యామంత్రి శ్రీ వి. బలరామరెడ్డి అధ్యక్షతన విస్తృత సమావేశం జరుగుతుంది. డాక్టర్ ఏ. డి. దేశ్‌ముఖ్ అంత్యోదయ న్యాసమిస్తారు.

వర్గీకృత ప్రకటన

వేలం నోటీసు

గుడివాడ గ్రామ కాపురస్తులు కరాటి సుబ్బయ్యగారి కుమార్తె సత్యనారాయణరావుగారికి గల ఈ క్రింద ఉదహరించిన స్థిరాస్తులు 5.11.66 వ తేదీ ఉ॥ 11.00 గంటలకు గుడివాడ గ్రామములో తాలూకా అసిస్టుంటు కలెక్టరు స్పెషల్ డిప్యూటి తహసీల్దారు (టాక్సు రికవరీ ఆఫీసరు) వారిచే రాబడిపన్ను బాకీకింద వేలము వేయబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

1. బాపులపాడు గ్రామములో (R. S. No. 188/4) 70 సెంట్లు భూమి.

2. గుడివాడ గ్రామములో ఈ క్రింద ఉదహరించిన రెండు నెంబరులు గల నివాసములు.

5/141, 5/142, మరియు (6) 7/93

విజయవాడ, 2.11.66. } స్పెషల్ డిప్యూటి తహసీల్దారు. (ఇన్ ఛార్జు).

అమెరికాచే బ్రహ్మాండమైన రాకెట్ ప్రయోగం

కేప్‌కెనెడి నవంబర్ 3— అమెరికా నేడు బ్రహ్మాండమైన టైటాన్ 3 సి రాకెట్‌ను ప్రయోగించినది భవిష్యత్‌లో పెద్ద లేబరేటరీ అంతరిక్షంలోకి పంపడానికి ఈ ప్రయోగం ప్రాతిపదిక

16 అంతస్తుల ఎత్తుగల ఈ రాకెట్ మూడు ఉపగ్రహాలను మరొక అంతరిక్ష నౌకనొకను తీసుకెళ్ళినది

చైనా కమ్యూనిస్టుపార్టి సంస్కరణ కృషి

ఇంకా కొనసాగగలదట

పీకింగ్ నవంబరు 3— చైనీస్ కమ్యూనిస్టుపార్టిని పరిశుద్ధంచేసే కార్యక్రమం ఇంకా కొనసాగగలదని పార్టీ నాయకులు విన్నవించినవరదారు

పార్టీ కేంద్ర సంపాదకీయ పత్రిక "రెడ్‌ఫ్లాగ్" ప్రచురించిన సంపాదకీయంలో ఈ హెచ్చరిక వున్నది

ప్రతిపక్షశక్తుల వలనకుదిని తగ్గించడం కొంతకాలం చాలకపోవచ్చునని ఈ పత్రిక పేర్కొన్నది

జాన్సన్ వాషింగ్టన్ రాక

వాషింగ్టన్ నవంబరు 3 — అమెరికా ప్రెసిడెంట్ జాన్సన్ తన ఆసియా పర్యటనను ముగించుకొని నేడు తిరిగి వైట్ హౌస్‌లోని తన కార్యాలయానికి హాజరయ్యారు

వియత్నాంపట్ల తనవిధానాలను ఇతరవరు సమర్థించినట్లు ఆయన ఈ పర్యటన ముగింపు సందర్భంగా అమెరికన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు

రేపు ఆయన తిరిగి పర్యటనకు వెళ్ళగలరని తెలుస్తున్నది

ఏడు ఆసియాదేశాలలో తన అనుచరులను గురించి దక్షిణ వియత్నాంలో పోరాటం సాగిస్తున్న అమెరికన్ దళాల ప్రతిభను గురించి జాన్సన్ పత్రికలవారితో ప్రస్తావించారు

మద్రాసు అసెంబ్లీ నవంబర్ నాలుగవ తేదీన ప్రైవేట్ విద్యాసంస్థల బిల్లును పరిశీలించి చట్టం సవరణ బిల్లును ఉమ్మడి సంఘానికి పంపించింది

గ్రామీణ విద్యుదీకరణకు సహకారసంఘాల ఏర్పాటు

అమెరికన్ నిపుణుల బృందం సిఫారసు

న్యూఢిల్లీ, నవంబరు 3—

గ్రామీణ ప్రాంతాలలో విద్యుచ్ఛక్తి సప్లయికి సహకార సంఘాలను స్థాపించాలని అమెరికన్ బృందం సిఫారసు చేసినది.

ఈ బృందంలో నలుగురు అమెరికన్ గ్రామీణ విద్యుదీకరణ నిపుణులున్నారు. ఈ సమస్యను పరిశీలించడానికి కేంద్ర ప్రభుత్వం ఆహ్వానంపై ఇండియా వచ్చారు

గ్రామీణ విద్యుదీకరణకు సహకార సంఘాల ఏర్పాటు ఎంతవరకు సాధ్యమనే విషయం పరిశీలించారు.

అమెరికన్ నిపుణులు వివిధ రాష్ట్రాలలోని అధికారులతోను, రాష్ట్రాల విద్యుచ్ఛక్తి సంస్థల అధికారులతోను, ఇతర భారతీయ నిపుణులతోను సంప్రతింపులు జరిపారు.

తమ సంప్రతింపుల అనంతరం ఇండియాలో గ్రామీణ విద్యుదీకరణకు హెచ్చు అవకాశాలున్నట్లు, ఈ విషయంలో సహకార సంఘాలు గణనీయంగా తోడ్పడే పరిస్థితి వున్నట్లు అమెరికన్ నిపుణులు అభిప్రాయం ప్రకటించారు.

గ్రామీణ ప్రజల ఆర్థిక స్థోమత తక్కువగా వుండడం దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం ప్రారంభదశలో దీర్ఘకాలికబుణాలను సహకార సంఘాలకు యివ్వాలని నిపుణుల బృందం సిఫారసు చేసినది.

నాగార్జునసాగర్ గేటు లోపం

తమకెట్టి బాధ్యత లేదని జర్మన్ కంపెనీ వివరణ

హైదరాబాద్, నవంబర్ 3— నాగార్జునసాగర్ గేటును తయారుచేసిన జర్మన్ సంస్థ నేడొక ప్రకటనచేస్తూ గేటు సరిగా పని చేయకపోవడానికి కారణం తాము కాదని స్పష్టపరచారు.

తయారు చేసిన గేటు నాగార్జునసాగర్ వాడిన రీతిగా వాడడానికి కాదని. అందుకు భిన్నమైన పరిస్థితిలో వాడాలని జర్మన్ కంపెనీ వివరించినది.

ఈ విషయం ప్రాజెక్టు అధికారులకు స్పష్టపరచినట్లుగా కూడా వివరించడం జరిగినది.

గేటు పనిచేయకపోకడం వలన కృష్ణానదిలోని నీరు ఎంతో వృధాఅయిపోయినది.

లోకసభలో ప్రతిపక్ష సభ్యుల వాకౌట్

న్యూఢిల్లీ, నవంబరు 3 — ప్రతిపక్షసభ్యులు నేడు పార్లమెంటు నుంచి వాకౌట్ చేశారు.

ప్రశ్నోత్తరాల సమయం అనంతరం కార్‌అక్సిడెంట్ తీర్మానాలు వాయిదా తీర్మానాలు ప్రతిపాదించడానికి కేటాయించిన వ్యవధిని తగ్గించాలని పార్లమెంటు సమావేశాల నిర్వహణ వలనే సంపాదకీయాలను తిరిగి పరిశీలించవలసి సంపాదకుడు శ్రీ హెచ్. వి. కామత్ ప్రతిపాదించిన తీర్మానం త్రోసివుచ్చడంతో ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేశారు.

తీర్మానాన్ని వ్యతిరేకించారు 143-131 ఓట్లతో త్రోసివుచ్చారు.

పశ్చిమ పాకిస్తాన్‌కు గోధుమ కొరత

న్యూఢిల్లీ, నవంబరు 3 — పశ్చిమ పాకిస్తాన్‌లో గోధుమ ఉత్పత్తి తగ్గి, ధరలు పెరిగినట్లు మొన్నరాత్రి ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ తన రేడియో ప్రసంగంలో చెప్పారు.

ఉత్పత్తి తగ్గిపోవడాన్ని సాకుగా తీసుకొని, వర్తకులు గోధుమ ధరలను పెంచివేశారని అయన అన్నారు.

విదేశాలనుంచి గోధుమను విశేషంగా దిగుమతి చేసుకొనడానికి పాకిస్తాన్ ప్రభుత్వం యత్నిస్తున్నదని అయన తెలిపారు.

జి. టి. ఎక్స్‌ప్రెస్ సర్వీసు పునరుద్ధరణ

న్యూఢిల్లీ, నవంబర్ 3— రేపు ఇక్కడ నుంచి బయలుదేరవలసిన పదరన్ ఎక్స్‌ప్రెస్‌ను రద్దు చేసినట్లు ఉత్తర రైల్వే నేడొక ప్రకటనలో పేర్కొన్నది. ఢిల్లీ ఎక్స్‌ప్రెస్‌ను రేపు మామూలుగా నడపాలని.

శ్రీ అమృతరావు దీక్షవిరమించినందుకు సర్వత్రా హర్షం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్ నవంబర్ 3—

శ్రీ అమృతరావు నిరాహార దీక్షను విరమించినట్టు వచ్చిన వార్త అన్ని వర్గాలవారికి ఇక్కడ ఎంతో సంతృప్తిని కలుగజేసింది

స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి వ్యాఖ్యానిస్తూ ఈ వార్త ఆంధ్ర ప్రజలకు ఎంతో సంతోషదాయకమైనదని అన్నారు ఆంధ్రుల న్యాయమైన హక్కులను కేంద్రం ఆమోదించగలదనే ఆశాభావాన్ని అయన వ్యక్తపరచారు ఈ సమస్యను కేంద్రం శీఘ్రతంగా పరిష్కరించగలదనే ఆశాంక్షను అయన వెల్లడించారు

కమ్యూనిస్టు నాయకులు శ్రీ ముద్దు మహమ్మద్ వ్యాఖ్యానిస్తూ నిరాహారదీక్ష ఈ సమస్యను కేంద్రం గుర్తించడానికి ఎంతగానో తోడ్పడినదని అయన అన్నారు

అయితే న్యాయమైన హక్కును సాధించే వరకు ఆంధ్రప్రజలు విశ్రమించరని అయన హెచ్చరించారు

వాణిజ్యమంత్రి అధ్యక్షులు శ్రీ ఎన్ రాజగోపాల్ వ్యాఖ్యానిస్తూ నల్గవ ప్రణాళికలో విదుర కొరత దృష్ట్యా ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన సాధ్యపడక పోయినప్పటికి అంతకు అవసరమైన ప్రాతిపదిక ఏర్పడగలదని అయినప్పటికి ప్రణాళికలో ఫ్యాక్టరీ రాగలదని అన్నారు

ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె ఎల్ నరసింహం (ఎం ఎల్ ఏ) ఈ వార్తపై వ్యాఖ్యానిస్తూ ఇది ప్రజల విజయంగా పేర్కొన్నారు అరెస్టు చేసినవారిని విడుదలచేయాలని అయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

పోలీసు కాల్పులలో మరణించిన వారి కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని అయన సూచించారు

సంజీవరెడ్డి ప్రకటనకు నిరసన

శ్రీ బొప్పన హనుమంతరావు శ్రీ కె ఓబులరెడ్డి నేడొక సంయుక్త ప్రకటన చేస్తూ శ్రీ ఎన్ సంజీవరెడ్డి ఢిల్లీలో ఒక సభలో ప్రసంగిస్తూ పేర్కొన్నట్లుగా చెప్పబడే అంశాలను ఖండించారు

ఈ కింది విధంగా శ్రీ సంజీవరెడ్డి ఢిల్లీ సభలో పేర్కొన్నట్లు వారు ఆరోపించారు

"ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనకు సమ్మతించడం అంటె హింసాయుతచర్యలకు తలవొగ్గడంకాగలదు. ఎవరినో సంతృప్తిపరచడానికి ఈ విధంగా చేయరాదు."

శ్రీ సంజీవరెడ్డి కేంద్ర ఉక్కుమంత్రిగా వున్నప్పుడు సమర్థుగా వ్యవహరించివున్న సమయంలో ప్రజల అగ్రహావేశ సంఘటనలు దాని పర్యవసానంగా వచ్చిన విచారకర పరిణామాలు లేకుండా వుండేవని వారు పేర్కొన్నారు.

కట్టి విషయాలలోనైనా ఉన్నత పదవులలోవున్నవారు ఆంధ్రప్రభుత్వాన్ని సమర్థించాలని, ముఖ్యమంత్రికి అండగా వుండాలని, చిన్న విషయాలలో అభిప్రాయ బేధాలు భారీప్రాణనష్టానికి అవకాశంగా విలవరాదని వారు వివరించారు.

శ్రీ సుబ్బారెడ్డి హర్షం

కేంద్ర మంత్రివర్గ ఉపసంఘం సానుకూల పక్షమైన నిర్ణయం గైకొన్నదని రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

రాష్ట్రంలో ఇక మామూలు పరిస్థితులు నెలకొనగలవన్న ఆశాభావాన్ని శ్రీ సుబ్బారెడ్డి వ్యక్తంచేశారు.

శ్రీ అమృతరావు దీక్ష విరమణ వార్త

ప్రధానికి ముఖ్యమంత్రి తంతి

హైదరాబాద్, నవంబర్ 4— శ్రీ అమృతరావు నారాంజ రసమిచ్చిన తర్వాత ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రధాని ఇందిరా గాంధికి ఈ వార్తను తెలియజేశారు.

ఈ విషయంలో ప్రధాని సానుభూతి, ఉక్కుఫ్యాక్టరీ ఏర్పాటుపై కర్తవ్యం గైకొనడానికి ఉపసంహరిస్తూ ఏర్పాటుచేయడం, విశాఖలో ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఉపసంహరించిన పత్రికలలో వచ్చిన వార్త, తన పర్యటన నేడు శ్రీ అమృతరావు దీక్ష విరమణకు తోడ్పడినట్టు ముఖ్యమంత్రి ప్రధానికి తెలియజేశారు.

ఉక్కుఫ్యాక్టరీ ఏర్పాటుపై శ్రీ అమృతరావు కొనసాగించిన దీక్ష రాష్ట్రమంతటా ఆందోళనకు తీవ్ర మొనరించినది. అనేక ప్రాంతాలలో గత మూడు నాలుగు రోజులుగా ఆందోళన హింసాత్మక రూపం పొందింది.

ఈ సందర్భంలో 17 మంది ప్రాణాలు కోల్పోయారు. విశాఖపట్నంలోనే పదిమంది మృతిచెందారు. ప్రభుత్వం ఆస్తులకు నష్టం వంపబడింది. అందులో రైల్వే ఆస్తుల నష్టం అత్యధికం.

శ్రీ బ్రహ్మానందరెడ్డి తన తంతిలో ఇటీవల ఉత్పన్నమైన హింసాత్మక చర్యలు అయన శ్రీ (అమృతరావు)కు మిక్కిలి బాధ కలిగించాయని, ప్రజల శ్రేయస్సు దృష్ట్యా హింసాత్మక చర్యలను కలిపివేయాలనే ప్రధాని మాదవకు శ్రీ అమృతరావు అంగీకరించారని కూడా వివరించారు.

రాష్ట్రంలో హింసాత్మక చర్యలకు ఇక స్వస్తిపెట్టి శాంతియుతంగా వుండాలని ముఖ్యమంత్రి ప్రజలకు విజ్ఞప్తి చేశారు

ఉపవాస దీక్ష విరమి పదిరోజులు విశాఖలో అనేకుల హస్తంధారని ముఖ్యమంత్రి ఇక్కడ పత్రికా ప్రతినిధులతో చెప్పారు

డోర్నకల్లులో బాష్పవాయు ప్రయోగం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

హైదరాబాద్ నవంబరు 3 — వరంగల్లు జిల్లాలోని డోర్నకల్లు పోస్టు ఆఫీసుకు విప్పుపెట్టిన ప్రదర్శకులను చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయు ప్రయోగం చేసినట్లు నేడిక్కడకు వర్తమానం చేరింది

కమ్యూనిస్టు ఎం ఎల్ ఏ అరెస్టు

వరంగల్‌లో ఎరిపిక్షిత ఉద్రిక్త గావున్నది కమ్యూనిస్టు శాసనసభ్యుడు శ్రీ ఎన్ మోహనరావును అరెస్టు చేసినట్లు మరొక వర్తమానంద్వారా తెలియవచ్చింది

బిక్కవోలు రైల్వే స్టేషన్‌పై దాడి

భవనానికి ప్రదర్శకులు విప్పు పెట్టినట్లు వార్త

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్ నవంబర్ 3—ప్రదర్శకులు నేడు బిక్కవోలు రైల్వేస్టేషన్‌పై దాడిచేసి స్టేషన్ భవనానికి విప్పుపెట్టినట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు నేటి సాయంత్రం ఒక పత్రికాప్రకటనలో తెలియచేశారు

బిక్కవోలు మేడపాడు స్టేషన్‌లలో సిగ్నలింగ్ పెరికమ్యూనికేషన్స్ సామగ్రికూడా నష్టం వాటిల్లినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

అక్టోబరు 29 వ తేదీ నుంచి దాదాపు 2200 మంది ప్రయాణీకులు అసౌకర్యపడ్డారు. తుని స్టేషన్‌లో చిక్కుకుపోయారని, రైల్వే ఆదాయంలో 14 లక్షల రూపాయలమేరకు నష్టం వాటిల్లినదని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

విజయవాడ, సికింద్రాబాద్ డివిజన్‌లలో రైళ్ళ రాకపోకలు ఇప్పటికీ ప్రారంభం కాలేదు.

సికింద్రాబాద్ డివిజన్‌లో కొద్ది పద్నీలు మాత్రం పోలీసుల రక్షణతో ప్రధాన మార్గాలపై తిరుగుతున్నవి.

సికింద్రాబాద్-హైదరాబాద్ ప్రాంతంలో కూడా కొద్ది బస్సులు మాత్రం తిరుగుతున్నాయి.

రాష్ట్రంలో అల్లర్ల వలితంగా 33 గూడ్సు రైళ్ళు దెబ్బతిన్నవి. 14 ప్యాసింజర్ రైళ్ళు వివిధ ప్రాంతాలలో ఆగిపోయినవి.

కాకినాడలో ఉద్రిక్తత

కాకినాడలో పరిస్థితి ఉద్రిక్తంగా వున్నది. ఇవాళ ఉదయం ఊరేగింపు జరపడానికి ప్రదర్శకులు యత్నించారు. సూర్యారావు పేట పోస్టు ఆఫీసుకు విప్పు పెట్టడానికి ప్రదర్శకులు రెండుసార్లు యత్నించారు.

కరీంనగర్‌లో పెట్రోల్‌బంకులకు నిప్పు

కరీంనగర్‌లో రెండువేలమంది విద్యార్థులు నేడు జిల్లా పరిషత్ భవనాన్ని ధ్వంసం చేసి, పట్టణంలోని అయిదు పెట్రోల్ బంకులకు నిప్పుపెట్టారు.

6 వ తేదీన ముఖ్యమంత్రి ఢిల్లీ పయనం

హైదరాబాద్, నవంబర్ 3— ఆహార సమస్యపై సమావేశానికి హాజరుకావడానికి నవంబర్ ఆరవ తేదీన ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఢిల్లీ వెడతారు. 8, 9 తేదీలలో ప్రణాళికపై చర్చలో పాల్గొంటారు. నవద తేదీన అయన తిరిగి హైదరాబాద్ వస్తారు.

హైదరాబాద్ తిరిగి రాక

హైదరాబాద్, నవంబరు 3 — ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేటి సాయంత్రం విశాఖపట్నంనుంచి తిరిగి వచ్చారు.

న్యూఢిల్లీ, నవంబర్ 4— దిగుమతి రైసెన్సులకాలపరిమితిదాటిన తర్వాత అమీచంద్ ప్యారేలాల్ సంస్థకు మూడుసార్లు ఉక్కు దిగుమతి చేసుకొన్న విషయాన్ని బొంబాయి కస్టమ్స్ అధికారులు కనుకొన్నట్లు ఆర్థికశాఖ స్టేట్ మంత్రి శ్రీ వి. అర్. భగత్ నిన్న లోకసభలో తెలిపారు.

26 మంది నావికుల మరణం

మద్రాసులో తుఫాను బీభత్సం

మద్రాసు నవంబర్ 3— మద్రాసు రేవులో బలమైన సముద్రంలో లైబీరియన్ "ఫ్రోగెన్" ధ్వంసం కావడంతో నౌకలోని సిబ్బందిలో 26 మంది మరణించినట్లు కనిపిస్తున్నారు

నౌకలోని 40 మందిలోను మిగిలిన 14 మందిని రక్షించారు నౌక రెండుగా గరిలిపోయింది

తీవ్రమైన తుఫాను వలన మద్రాసులో పౌర జీవితం దెబ్బతిన్నది

వందకిలో మీటర్లు వేగంతో గాలి వీచినది

మద్రాసు రేవుకు దక్షిణంగా మరికొంత దూరం ఒడ్డు వట్టినది

నేటి ఉదయం మద్రాసు రేవునుంచి బయలుదేరిన అండమాన్ నౌక సురక్షితంగా వున్నట్టు వర్తమానం అందినది

రేవులోని నాలుగునౌకలుకూడ స్వల్పంగా దెబ్బతిన్నవి

విమానం సర్వీసు రద్దు

తుఫాను కారణంగా మద్రాసు విమానాల రాకపోకలను రద్దుచేశారు రైళ్ళ రాకపోకలనుకూడా రద్దు చేశారు

బొంబాయి మద్రాసు మధ్య టెలిఫోన్ డయల్ వద్దతి పూర్తిగా దెబ్బతిన్నది

వ్యవసాయ ధరల కమిషన్

న్యూఢిల్లీ నవంబర్ 4— కలకత్తాలోని మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్‌లో అర్థిక శాస్త్రాధ్యయనుగా పనిచేసిన డాక్టర్ ఎం. ఎల్ మిత్రా వ్యవసాయ ధరల కమిషన్ చైర్మన్ పదవి స్వీకరించాడు

అయిదవ తేదీన సహకార సంఘం ఊరేగింపు రద్దు

హైదరాబాద్ నవంబరు 4—అఖిల భారత సహకార బహుత్సవం సందర్భంలో నవంబరు అయిదవతేదీన నిర్ణయించిన సహకార సంఘం వారి ఊరేగింపును విరమించినట్లుగా రాష్ట్ర సహకార సంఘం అధ్యక్షులు శ్రీ జి చంద్రశేఖరన్ నిన్న ప్రకటించారు

గోదావరి ప్రాంతంలో పంటలకు నష్టం

సత్వర చర్యలు గైకొనాలని ప్రభుత్వానికి శ్రీ లచ్చన్న విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్ నవంబర్ 4— రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో ఉత్పన్నమైన అనావృష్టి పరిస్థితుల నివారణకు ప్రభుత్వం గట్టి చర్యలు గైకొనాలని రాష్ట్ర స్వతంత్ర పార్టీ అధ్యక్షులు శ్రీ జి లచ్చన్న (ఎం ఎల్ ఏ) విజ్ఞప్తి చేశారు

దక్షిణ దేశంలోనే పెద్దదైన గోదావరిలో కూడా ఆయకట్టు చివరి భూములకు అందకపోవడం కరంగా వున్నదని అయన ఒక ప్రకటనలో వివరించారు ఈ నది క్రింద మొదటి పంట పొలాలకు దెబ్బతిన్నదని శ్రీ లచ్చన్న అన్నారు

ఆయకట్టుదారులు తమ రెండవ పంట విషయంలో కూడా మిక్కిలి ఆందోళనచెందుతున్నారని కనుక గత శతాబ్దంలో నది లో పేరుకుపోయిన పూడికను తీయించడానికి ప్రభుత్వం సత్వర చర్యలు గైకొనాలని శ్రీ లచ్చన్న విజ్ఞప్తిచేశారు

శ్రీ వంజీవరెడ్డి విగ్రహం విధ్వంసన

శ్రీ లక్ష్మణదాసు నిరసన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్ నవంబర్ 4—రాష్ట్రంలో ఇటీవల జరిగిన సంఘటనలు ముఖ్యంగా విజయవాడలో శ్రీ వంజీవరెడ్డి విగ్రహాన్ని ధ్వంసంచేయడం కొన్ని నెలలుగా రాజకీయాలలో కానవస్తున్న క్షీణదశకు తార్కాణమని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎల్ లక్ష్మణదాసు అన్నారు

బొమ్మలను తగులబెట్టి విగ్రహాలను విధ్వంసం చేసినంతమాత్రాన వ్యక్తిత్వం నశించేశాలదని అయన అన్నారు

"లక్ష్యం సిద్ధించకపోతే తిరిగి ప్రాయోపవేశం"

శ్రీ అమృతరావు స్పష్టీకరణ

విశాఖపట్టణం, నవంబరు 4— విశాఖలో ఉక్కుఫ్యాక్టరీ స్థాపన కోసం ఇరవైరోజులపాటు ప్రాయోపవేశ దీక్ష వహించిన శ్రీ అమృతరావు ఓపక తమ దీక్షను విరమించిన పిదప పత్రికా ప్రకటనలో ఉక్కుఫ్యాక్టరీ స్థాపన లక్ష్యం నెరవేరకుంటే తిరిగి నిరశనదీక్ష ప్రారంభించగలనని హెచ్చరించారు. ఇకపై ఉద్యమాన్ని కాంతియుతంగా కొనసాగింప వలెనని అయన ఆంధ్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి విజ్ఞప్తిని పెద్దల సలహాలను, వారి అభిమతాన్ని పాటించి విశాఖ వద్దనే ఉక్కుఫ్యాక్టరీ నెలకొల్పవలెనన్న కేంద్ర ప్రభుత్వ ఉపసంఘం నూతనమని పురస్కరించుకొని తాము దీక్ష విరమణ చేసినట్లు అయన తమ ప్రకటనలో పేర్కొన్నారు. కాంతియుతంగా తాము ప్రారంభించిన ఉద్యమాన్ని కొందరు స్వార్థపరులు, పరమ వ్యతిరేకశక్తులు స్వీయ ప్రయోజనాలకోసం పెడమార్గం త్రొక్కించి హింసా దౌర్జన్యాలకు పాల్పడినందుకు శ్రీ అమృతరావు తమ విచారం వ్యక్తం చేశారు.

ఉద్యమంపట్ల సానుభూతితో, తమపట్ల ఆదరం కనబరచిన ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శ్రీనివాస అయ్యంగార్, విశాఖ మునిసిపల్ చైర్మన్ శ్రీ టి. ఎస్ ఎన్. రాజు, పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎస్. సూర్యారావు, డాక్టరు ఎం. వి. కృష్ణరావు, డాక్టర్ ఎం. రామారావు, జిల్లా కలెక్టరు శ్రీ అబిద్‌హుస్సేన్‌కు, విద్యార్థులకు యువకులకు, ఆంధ్ర ప్రజలకు అయన తన కృతజ్ఞతలు తెలియజేశారు. దేశంలో పెక్కు చోట్ల కల్లోలాలు జరిగినందుకు శ్రీ అమృతరావు విచారం వ్యక్తంచేస్తూ. దుర్ఘటనలో ప్రాణాలను కోల్పోయినవారి కుటుంబాలవారికి తమ గాఢ సానుతాపాన్ని వ్యక్తం చేశారు.

ఆంగ్లో-అమెరికన్ నిపుణుల బృందం సిఫారసుల మేరకు సత్వర నిర్ణయం గైకొని విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీ స్థాపించవలెనన్న ఆంధ్రప్రజల గాఢవాంఛను కేంద్రం దృష్టికి తేవడం, ఈ విషయంలో ప్రజాభిప్రాయాన్ని సమీకరించడమే తాము అమరణ నిరశన దీక్షను వహించడానికి కారణమని శ్రీ అమృతరావు తమ ప్రకటనలో స్పష్టం చేశారు. పరిస్థితి అలా వచ్చాయి కనుక తాము పకాలంలో దీక్షను ప్రారంభించినట్లు అయన చెప్పారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, అమె మంత్రివర్గం ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయాలనుకున్నారు అనే భావాన్ని అయన వెలిబుచ్చారు.

పారిశ్రామికంగా ఆంధ్రప్రదేశ్ ఎంతో వెనుకబడి వున్నదని, భారీ పరిశ్రమలలో పక్షపాతం అసెంబ్లీలో ప్రకటించారు.

ఆంధ్రకు న్యాయమైన వాటా రావలెనని, ఉక్కుఫ్యాక్టరీ స్థాపన విషయంలో జాగు జరిగినా, వ్యతిరేకవిధానం జరిగినా ఆంధ్రకు అన్యాయం, ఆంధ్ర ప్రజలకు నిరాశ, నిస్పృహలు కలిగి ఇబ్బందులకు లోనుకాగలరని భావించి, గాంధేయ సిద్ధాంతానుసారం నిర్మాణ కార్యకర్తగా తాము నిరాహార దీక్షకు ఉద్యమించినట్లు శ్రీ అమృతరావు పేర్కొన్నారు.

అహింసాయుతమైన పద్ధతికి అనుగుణంగా తాము నిరాహారదీక్ష వహించగా, రాష్ట్రమంతటా అసాధారణమైన సానుభూతి కనబరచి తమను బలపరచారని, ఈ సమస్యపై ఆంధ్ర ప్రజలందరు ఏకమైనారని, ముఖ్యమంత్రి శ్రీ

బందరు పట్టణ కళాకారుల సంఘం

ఏర్పాటుకు నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, నవంబరు 4 — స్థానికంగా వున్న నాటక సమాజాలు, గ్రంథాలు, సమాజ నిర్వాహకులు కలసి బందరు పట్టణ కళాకారుల సంఘాన్ని ఏర్పాటు చేసికొనడానికి శ్రీ రంగనాయకస్వామి దేవాలయంలో మొన్న నాటక రచయిత శ్రీ విడియాల చంద్రశేఖరరావు అధ్యక్షతన సమావేశం జరిపారు.

స్థానిక నిరుపేద వృద్ధ కళాకారులకు తృతీయ కల్పించడానికి, పరిపత్తు నిర్వహించడానికి ఇతర పోటీలలో పట్టణ స్థాయిలో పాల్గొనడానికి, నాటకాల అభివృద్ధికి ఈ సంఘం తోడ్పడగలదని సమావేశకర్త శ్రీ విన్నకోట వెంకటేశ్వరరావు వివరించారు.

పట్టణ స్థాయిలో కళాకారుల సంఘం అవశ్యకతను వివరిస్తూ శ్రీయుతులు సుసర్ల రామచంద్రరావు, రావరాజు నరసింహారావు, పి.వి. నారాయణరాజు, లితో కృష్ణమూర్తి, అంక మందరరామయ్య, పల్లూరి మోజస్, మోహన్ ప్రసంగించారు.

సంఘం విజయవాడలో రూపొందించిన నాటికి శ్రీయుతులు భానుజీ నరసింహారావు, పి.వి. నారాయణరాజు, పి.ఎస్. నారాయణ, లితో కృష్ణమూర్తి, అంక మందరరామయ్యతో కార్యనిర్వాహక కమిటీని ఏర్పాటు చేశారు. శ్రీ విన్నకోట వెంకటేశ్వరరావు కన్వీనరుగా వ్యవహరిస్తారు.

నట గోష్ఠి

బందరు, నవంబరు 4—స్థానిక చింతగుంట పాలెంలోని నవయుగ నాట్యమండలి ఆధ్వర్యాన ఇటీవల శ్రీ పి. వి. నారాయణరాజు అధ్యక్షతన "నట గోష్ఠి" జరిగినది. శ్రీయుతులు నందివాడ జగన్మోహన గణేశ్వరరావు, ఆదిసేషు, కట్టా శివగంగాధరరావు పాల్గొని వివిధ అంశాలను వివరించారు. శ్రీ మెట్ల వణ్ముఖరావు వందనసమర్పణం కావించారు.

అంతర్జాతీయ యాత్రా సమాచార కేంద్రం

బందరు, నవంబరు 4—అంతర్జాతీయ "యాత్రా సమాచార కేంద్రాన్ని ఇక్కడి జగన్నాథపురంలో శ్రీ మాదిరెడ్డి రంగనాథం స్వంతంగా నెలకొల్పడానికి సన్నాహాలు చేస్తున్నారు. స్థానిక ప్రజలలో యాత్రాభిలాష పెంపొందింపచేయడం ఈ సంస్థ ప్రధాన లక్ష్యం. అందుకనుగుణంగా ఉచితంగా యాత్రా సమాచారాన్ని తెలియచేస్తారు. యాత్రా సాహిత్యాన్ని అందిస్తారు.

పాల ఉత్పత్తిదారుల సాధకబాధకాలు

గమనించవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుడివాడ, నవంబరు 4 — పాలఉత్పత్తిదారుల సంఘం కార్యనిర్వాహకవర్గం సమావేశం మొన్న ఇక్కడకు సమీపాన గూడవల్లిలో కార్యదర్శి శ్రీ వర్మతనేని వెంకటరత్నంగారి గృహంవద్ద జరిగినది.

కరవు పరిస్థితులు ఏర్పడి తెలంగాణా, రాయలసీమలకు విశేషంగా పశుగ్రాసం ఎగుమతి అవకాశాలు, దానాల ధర విపరీతంగా పెరిగిపోవడంవల్ల, వారి సమీపంగా పాడి ధర పెరగకపోవడంవల్ల పాడిపశువుల సంఖ్య తగ్గిపోవడంతేగ. పశువుల మరణంవల్ల కలిగిన నష్టాలను ప్రభుత్వం పరిహరించకపోవడంతో పాల ఉత్పత్తిదారులు చాలా నష్టపడుతున్నారని, కనీస ప్రభుత్వం దానాలధర తగ్గించకపోగా పాలధరను రెట్టింపుధరకు పెంచడంగాని చేసి, ఉత్పత్తి అయిన పాలన్నిటిని సేకరించి పాలఉత్పత్తికి సహాయపడవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

పశ్చిమకృష్ణ అనుకూలించకపోతే దానమన్న నేపథ్యలో పాల ఉత్పత్తి పూర్తిగా తగ్గిపోయి ఎగుమతి నిలిచిపోగలదని ప్రభుత్వానికి తెలియచేయవలసిన కూడా వీరు నిర్ణయించారు.

పాల ఉత్పత్తి సంఘం సభ్యులు అధికంగా పశువులను పోషించడానికి పశువుకొక్కటిదానికి పెట్టిరూపాయలు దీర్ఘకాలికంగా వడ్డీ లేకుండా అప్పులిచ్చే పద్ధతిని అమలుజరపవలసినదిగా సమావేశంలో సూచించారు.

కాళహస్తి దేవస్థానం అధికారి కృషికి ప్రశంస

కాళహస్తి, నవంబరు 4 — శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం ఆదాయం పూర్వం కంటే సాలీనా రు. 40,000 వరకు వృద్ధిపరచినందుకు, తన కాలంలో నేరు. 1,50,000 విలువ చేయగల 40 ఎకరాల భూమిని దేవస్థానానికి శ్రీ ఎస్. కె. కృష్ణారెడ్డి నుంచి కాళ్ళర పిశాళం పొందినందుకు మెయిన్ కాళహస్తీశ్వర దేవస్థానానికి పెయిర్ ట్రస్టీగా వచ్చిన పెద్దిన వస్త్రగ్రేడ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ ఆర్. సత్యనారాయణను దేవాదాయ, ధర్మదాయ కమిషనర్ ప్రశంసించారు.

శ్రీ సత్యనారాయణ పూర్వం ఈ దేవస్థానం పర్యవేక్షణంగా అభివృద్ధి అయినదని అధికార, అనధికార ప్రముఖులు ప్రశంసించారు.

సారస్వత నికేతన్ ఆదర్శకృషి

వేటపాలెం సభలో ప్రముఖుల ప్రశంస

వేటపాలెం, నవంబరు 4—గుంటూరు జిల్లాకలెక్టరు శ్రీ ఎం. వెంకటకృష్ణ అధ్యక్షతన ఇటీవల ఇక్కడి సారస్వత నికేతన్ 49వ జయంతి జరిగినది. సభలను గుంటూరు జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ మేడూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి ఉపాధ్యక్షులు స్వామి శివశంకరశాస్త్రి సభలను అధ్యక్షత వహించారు. శ్రీ అడుసుమల్లి శ్రీనివాసరావు ముఖ్యఅతిథులను సభకు పరిచయం చేశారు. ధర్మకర్త శ్రీ ఉప్పుకూరు జయరామదాసు గ్రంథాలయ వార్షిక నివేదికను చదివారు. శ్రీయుతులు అక్కల కోటయ్య, రొండా రామస్వామిరెడ్డి ప్రసంగించారు. శ్రీ శాకరపర్తి జ్వాలానరసింహం వందన సమర్పణం చేశారు.

స్థానిక లలిత కళాసమితి వారు సమర్పించిన శ్రీ బి. వి. వి. రాఘవేంద్రరావు విరచిత మైన "ప్రవరుడు" ఏకపాత్రాభినయాన్ని శ్రీ లొల్లా శ్రీరామమూర్తి చేశారు. కుమారి లక్ష్మి, సూర్యకుమారి నాట్యప్రదర్శనలిచ్చారు.

అంతకుముందు రోజున శ్రీయుతులు బృందావనం రంగారావ్యుడు, తుమ్మల సీతారామమూర్తి తమ స్వీయ కావ్యగానం చేశారు. శ్రీ సామవేదం జానకీరామశర్మ వంశవృక్షం ప్రాశస్త్యాన్ని వివరించారు. మదనాపల్లి స్వామి శివశంకరులు వ్యష్టిక్రమాన్ని చెప్పారు.

సారస్వత నికేతన్ గ్రంథాలయం ఆవరణలో విద్యార్థులకు బాల్‌వాడి స్కూల్ వార్షికోత్సవం సమితి ప్రెసిడెంటు శ్రీ రొండా రామస్వామిరెడ్డి అధ్యక్షతన జరిగినది. పిల్లలకు ఆటల పోటీలను నిర్వహించారు. బహుమతులు, మిఠాయిలు పంచారు.

సారస్వత నికేతన్ మహిళామండలి వార్షికోత్సవం నికేతన్ ప్రతిష్ఠాపకులు శ్రీ వి. శ్రేష్ఠి జనమజీ కమలాంబ వద్ద వర్ధంతిసభ శ్రీమతి కె. గెస్టిలాండ్ అధ్యక్షతన జరిగినది. శ్రీమతి విమలా మార్యం ప్రసంగించారు.

పొన్నూరు అభివృద్ధికి కృషి

పట్టణసంఘం విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పొన్నూరు, నవంబరు 4 — పొన్నూరు పట్టణ పురోభివృద్ధి సంఘం ఇటీవల ఇక్కడ సమావేశమయింది. పొన్నూరులో మాజిస్ట్రేటుకోర్టు వంద సంవత్సరాల క్రితం నుంచి కలదని, ప్రభుత్వ భవనాలతో ఒక వృద్ధుడు తాలూకా కేంద్రమని, కనుక ప్రజల అడిక ప్రయోజనాలకోసం తెలి, బాధ్యత వెళ్ళకుండా ఇక్కడ సివిల్‌కోర్టు అవసరాలను ప్రభుత్వం గుర్తించాలని ఈ సమావేశంలో పేర్కొన్నారు. పట్టణ జిల్లాని, ఇతర అధికారులను కలుసుకొని ఈ ప్రాంతం అవసరాన్ని గురించి తెలియచెప్పడానికి శ్రీ శ్రీనివాసరావు వంటుడు నాయకత్వాన ఒక ప్రతినిధి వర్గాన్ని నియమించారు.

పొన్నూరు సమితి అమలుకి మంత్రి సామలను, మంత్రులను కలుసుకోవడానికి శ్రీ వైద్యాధికారిని నియమించాలని ఈ సంఘంవారు తీర్మానంలో కోరారు.

ఈ సమావేశానికి శ్రీ ఎ. శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.

గుంతకల్లు - బెంగుళూరు రైలు మార్గం

త్వరలో బ్రాడ్‌గేజ్‌గా మార్పు

అనంతపురం, నవంబరు 4 — గుంతకల్లు - బెంగుళూరు మార్గాన్ని బ్రాడ్‌గేజ్‌గా మార్చడానికి ప్రభుత్వం సర్వే జరుగుతున్నట్లు డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంట్ శ్రీ వి. ఆర్. నాయర్ విలేకరులతో చెప్పారు.

వచ్చే ఏప్రిల్‌నాటికి సర్వే కార్యక్రమం పూర్తి కాగలదని భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. 175మైళ్ళ పొడవుగల ఈ మార్గాన్ని బ్రాడ్‌గేజ్‌గా మార్చడానికి దాదాపు 15 కోట్ల రూపాయల ఖర్చుకాగలదు.

గుంతకల్లు, ధర్మవరం మధ్య ప్రస్తుతమున్న మీటర్‌గేజ్ మార్గం అలాగే వుంటుంది.

వరంగల్లులో దొంగబంగారం స్వాధీనం

వరంగల్లు, నవంబరు 4 — గత గురువారం ఇక్కడ ఒక ఇంటిలో సెంట్రల్ ఎక్సైజ్ శాఖవారు విదేశపు గుర్తులుగల అరు బంగారు కడ్డీలను వశపరచుకొన్నారు ఒక్కొక్క కడ్డీ బరువు 60 తులాలుంటుంది

కేసును నమోదుచేశారు.

జనరల్ రిజర్వు ఇంజనీరు దళం రిక్రూట్ మెంటు

గుంటూరు, నవంబరు 4—జనరల్ రిజర్వు ఇంజనీరు దళంలో చేరడానికి ఈ దిగువ చోట్ల ఆయా తేదీలలో రిక్రూట్ మెంటు జరుగుతుంది.

నవంబర్ 7 వ తేదీలో విశాఖపట్నం, 9,10 తేదీలలో నిజాంరాష్ట్రం ప్రాంతి రిక్రూటింగు కార్యాలయం.



పై చిత్రం : ఉక్కు ఫ్యాక్టరీ ఉద్యమం సందర్భంలో బుగ్గిపాలైన గుంటూరు మునిసిపల్ లైబ్రరీ

పక్క చిత్రం : గుంటూరులో విద్యార్థుల మధ్యాహ్నపు భోజనాలకు సంబంధించిన ఆహారపదార్థాల స్టోర్సు. మొన్నటి ప్రదర్శనలలో ఇది కూడా విధ్వంసమైంది.

పెనుగాలులతో బందరులో కుంభవృష్టి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) బందరు, నవంబర్ 4—

బందరులోను, చుట్టుప్రక్కల ప్రాంతాలలోను నిన్న సాయంత్రం నుంచి కుంభవృష్టి కురిసింది.

ఆకాశం మేఘావృతమై ఇంకా ఖాళీ వర్షాలు పడే అవకాశం కన్పిస్తున్నప్పటికి. వాతావరణం కురిసే వర్షానికి తోడు తీవ్రంగా గాడుపు వీస్తున్నాయి.

విజయవాడలో వర్షం

రైతాంగానికి నష్టమని భావన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, నవంబర్ 4 — బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడిన కారణంగా మొన్న రాత్రి నుంచి ఇక్కడ వాతావరణంలో మార్పు వచ్చింది.

నిన్నటి నుంచి ఆకాశం మేఘావృతమై వుంది నిన్న సాయంత్రం నుంచి నేటి ఉదయం వరకు కొద్దిపాటుగా వర్షం కురిసింది. నేటి మధ్యాహ్నం నుంచి వెనుగాలితో పాటు వానజల్లు తోడుగా కురుస్తున్నవి. తుపానుగాలి ఈ ప్రాంతానికి సోకినట్లు భావిస్తున్నారు.

ఒకవేళ తుపాను, ఇతర మూడు నెలల పైరులకు వండి కోతకు సిద్ధంగా వున్న ఈ తరుణంలో గాలికి కూలిన వర్షం పడితే పంటలు పాడైపోవడం, పైరు పడిపోయి గింజలు మొలకెత్తడం వంటివి జరిగే పక్షంలో అపారమైన నష్టం కలుగుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఈలోపు ఎంతటి దాన్ని పరిగణనలో కొంటారో రోజులో గింజలు నష్టపోకుండా ఇంటికి చేరగలవనే దానితో వున్న రైతాంగానికి ఈ వర్షం విరామనే కలిగించింది.

"మహబూబ్‌నగరం మండల సాహిత్యం"

వనపర్తిలో గోష్ఠి

వనపర్తి, నవంబరు 4— మహబూబ్‌నగరం జిల్లా సాహిత్య సాంస్కృతిక సమితి "జ్యోతిర్మయి" ఆధ్వర్యాన ఇటీవల రెండు రోజులపాటు "మహబూబ్‌నగరం మండల సాహిత్యం" విషయమై గోష్ఠి జరిగినది.

అలంపురంలో జరిగిన మొదటి సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ గడియారం రామకృష్ణశర్మ జ్యోతిర్మయి తలపెట్టిన కార్యక్రమాన్ని ప్రశంసించి, అలంపురం ప్రాంతంలో కొనసాగిన సాహిత్య కృషిని వివరించారు. శ్రీ శేషవసంతుల వరసింహాచార్య సాహిత్య స్వరూప, ప్రయోజనాలను వివరించి దక్షిణ తిమ్మలాపాలుని "ఆంధ్రరామాయణము" కావ్యప్రకృతిని ఉగ్గడించారు. శ్రీ పెనవలి లింగయ్యశాస్త్రి వనపర్తి, జటప్రోలు ప్రాంతాలలో కవి పండితులు కావించిన కృషిని చారిత్రాలుగా వెల్లడించారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. పి. రామారావు స్వాగతం పలుకగా, కార్యదర్శి శ్రీ వి. మహాదేవయ్య వివరికమ సమర్పించారు

గద్వాలలో జరిగిన రెండవ సమావేశానికి శ్రీ ఇరివెంటి కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. గద్వాల ప్రాంతంలో వెలసిన సంస్కృత సాహిత్యం గురించి శ్రీ వంద్యాల అనంతరామప్రధాన్యులు, ఆంధ్ర సాహిత్యం గురించి శ్రీ గొట్టిముక్కల కృష్ణమూర్తి ప్రసంగించారు. స్థానిక కళాకారుల ఉపన్యాసాలు శ్రీ ఆర్. నీలకంఠరావు సమితి ప్రచురించిన కవితా సంకలనం "జ్యోతిర్మయి"ని సమీక్షించారు.

సమితి స్థానిక ప్రతినిధి శ్రీ పసుపుల చెన్నకేశవరెడ్డి సమితి ఆశయాలను వివరించారు. మహబూబునగరం ప్రతినిధి శ్రీ చాదూరి గోపాలరావు వందన సమర్పణం కావించారు.

ఉపసంహారంగా రెండు సమావేశాలలోను కవి సమ్మేళనం జరిగినది. వివిధ ప్రాంతాల కవులు పాల్గొన్నారు.

నెల్లూరు శ్రీ ఎ.సి. సుబ్బయ్య వృతి

స్థానిక సేవకులు

నెల్లూరు, నవంబరు 4— స్థానిక తుప్పు ప్రేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ ఆనిశెట్టి వెంకటసుబ్బయ్య తమ 60వ పుట్టిన గుండె పోటుతో గత నెల 28వ తేదీన హఠాత్తుగా మృతి చెందారు.

తుప్పు ప్రేమ సంఘం కార్యవర్గం వారు సమావేశమై సానుభూతి తీర్మానం చేశారు.

ఢిల్లీ-మద్రాసు విమానం సర్వీసు

హైదరాబాద్‌నుంచి వెనుకకు మరలింపు

హైదరాబాద్, నవంబర్ 4—మద్రాసులో తుఫాన్ పరిస్థితి దృష్ట్యా, ఢిల్లీనుంచి మద్రాసుకువెళ్ళే విమానాన్ని నిన్న హైదరాబాద్ నుంచి తిప్పి ఢిల్లీ పంపారు.

మద్రాసు వెళ్ళవలసిన 49మంది ప్రయాణీకులను హైదరాబాద్‌లో దింపివారికి హోటళ్ళలో వసతి ఏర్పాటు చేసినట్లు ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్పొరేషన్ అధికారి ఒకరు చెప్పారు.

వీరిలో 30 మందిని బొంబాయి మంచి బెంగుళూరు మీదుగా మద్రాసువెళ్ళే విమానంలో నేడు పంపించాలని నిర్ణయించినట్లు ఆయన చెప్పారు. ఈ విమానాన్ని ప్రత్యేకంగా హైదరాబాద్ మీదుగా నేడు తిప్పుతున్నారు.

మిగిలిన వారిని ప్రత్యేక విమానంలో రేపు పంపి వెడతారు.

గ్రామాధికార్ల సమావేశం

వాయిదా

ఏలూరు, నవంబరు 4— ఆయిదవ తేదీన ఇక్కడ జరుగవున్న పశ్చిమగోదావరి జిల్లా గ్రామాధికార్ల సంయుక్త సమావేశం ప్రాంతంలో కొనసాగిన సాహిత్య కృషిని వివరించారు. శ్రీ శేషవసంతుల వరసింహాచార్య సాహిత్య స్వరూప, ప్రయోజనాలను వివరించి దక్షిణ తిమ్మలాపాలుని "ఆంధ్రరామాయణము" కావ్యప్రకృతిని ఉగ్గడించారు. శ్రీ పెనవలి లింగయ్యశాస్త్రి వనపర్తి, జటప్రోలు ప్రాంతాలలో కవి పండితులు కావించిన కృషిని చారిత్రాలుగా వెల్లడించారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. పి. రామారావు స్వాగతం పలుకగా, కార్యదర్శి శ్రీ వి. మహాదేవయ్య వివరికమ సమర్పించారు

గద్వాలలో జరిగిన రెండవ సమావేశానికి శ్రీ ఇరివెంటి కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. గద్వాల ప్రాంతంలో వెలసిన సంస్కృత సాహిత్యం గురించి శ్రీ వంద్యాల అనంతరామప్రధాన్యులు, ఆంధ్ర సాహిత్యం గురించి శ్రీ గొట్టిముక్కల కృష్ణమూర్తి ప్రసంగించారు. స్థానిక కళాకారుల ఉపన్యాసాలు శ్రీ ఆర్. నీలకంఠరావు సమితి ప్రచురించిన కవితా సంకలనం "జ్యోతిర్మయి"ని సమీక్షించారు.

సమితి స్థానిక ప్రతినిధి శ్రీ పసుపుల చెన్నకేశవరెడ్డి సమితి ఆశయాలను వివరించారు. మహబూబునగరం ప్రతినిధి శ్రీ చాదూరి గోపాలరావు వందన సమర్పణం కావించారు.

ఉపసంహారంగా రెండు సమావేశాలలోను కవి సమ్మేళనం జరిగినది. వివిధ ప్రాంతాల కవులు పాల్గొన్నారు.

చైనా లేని విరాయుధీకరణ ఒప్పందం

! ఇండియా పాల్గొనరాదని డాక్టర్ కృష్ణారావు సూచన

మచిలీపట్నం, నవంబర్ 4 — చిన్న రాజ్యాలను గురించి అగ్రరాజ్యాలు కొంత రకం అరం చేసుకొనే విధంగా బహుళరాజ్యసమితి ద్వారా మనం చేయగలుగుతున్నామని వివిధ దేశ వ్యవహారాల శాఖలలో న్యాయ సంబంధాల సంయుక్త కార్యదర్శి డాక్టరు కె కృష్ణారావు ఇక్కడ అన్నారు. అగ్రరాజ్యాలు రాము ఇవ్వకపోవిన కడుపు నెల్లింపకపోవడం సమితి ప్రమేయం నెరవేర్చకపోవడమే వస్తున్నదని కనుపించే పరిస్థితిలో కూడా సమితి కార్యదర్శి శ్రీ ఉథాంట్ తమ విద్యుక్తధర్మాన్ని సమర్థంగా నిర్వర్తిస్తున్నారని అయన పేర్కొన్నారు. కడపటి నాలుగయిదు సంవత్సరాల నుంచి సైనిక వ్యయాలు పెరుగుతున్నాయని శ్రీ కృష్ణారావు అన్నారు. కడపటి రాజ్యాల శిఖరాగ్ర సభలో మూడు రాజ్యాల నాయకులు శ్రీయుతులు హార్వర్డ్ టబో, నాజర్, శ్రీమతి ఇందిరా గాంధి వియత్నాంను గురించి చర్చించి కాంతికి విజ్ఞప్తి చేశారు. స్థానిక రోటరీక్లబ్ టౌన్‌హాలులో ఏర్పాటుచేసిన సభలో డాక్టరు కృష్ణారావు ప్రసంగించారు. క్లబ్ ప్రెసిడెంటు శ్రీ టి. వెంకటరావు ఈ సభకు అధ్యక్షత వహించారు.

చైనా చేరని విరాయుధీకరణ ఒప్పందం పై ఇండియా సంతకం చేయరాదని ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ డాక్టరు కృష్ణారావు అన్నారు.

అమెరికా, రష్యాలు మధ్య చంద్రునిపై మానవుని దింపడానికై జరిగే పోటీలో ఏ దేశంపైఅయినా ఉపగ్రహం పడి బద్దలైతే దెబ్బనలిగిన వారు నష్టం జరుగుతుందని, ఆ పరిస్థితిని అరికట్టు సంబంధించిన దేశం చెల్లించాలని ఆయన అన్నారు.

శ్రీ ఎస్. శ్రీధరం వందన సమర్పణ గావించారు.

హైదరాబాద్‌లో "బంద్" సందర్భంలో అరెస్టయిన వారి విడుదల

హైదరాబాద్, నవంబర్ 4—మొన్న ఆంధ్రప్రదేశ్ బంద్ సందర్భంలో హైదరాబాద్‌లో అరెస్టు చేయబడిన 44 మందిలో 39 మందిని నిన్న సాయంత్రం నేటి మేజిస్ట్రేట్ ఉత్తర్వులపై జామీను మీద విడుదల చేశారు.

ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. సత్యనారాయణరెడ్డి, సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకులు శ్రీ బద్రీ విశాల్ పిట్టి, శ్రీ సాంబమూర్తి, కార్మిక నాయకుడు శ్రీ సలాఉద్దీన్ ఒవాసి జామీనుపై విడుదలయిన వారిలో వున్నారు.

రైతు సంఘం కార్యదర్శి శ్రీ వై. విరాస్వామి, శ్రీ రాజబహదూర్, నగర అభివృద్ధి కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ భాస్కరరావు గారలతో సహా అయిదుగురును కస్టడీలో వుంచారు.

విజయవాడ, నవంబరు 4— ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ లిల్లు కలెక్టర్ల మహాసభను గాంధి పురపాలక శాఖ మంత్రి శ్రీ నల్లపాటి వెంకటరామానాయుడు ఈ నెల 27వ తేదీన ఇక్కడ ప్రారంభిస్తారు. వరుసగా మరునాడు కూడా ఆరుగుతుంది.

ఐక్యరాజ్య సమితి దినోత్సవం

అనంతపురం

హిందూపురం, నవంబరు 4—అనంతపురం జిల్లా కళాకారులు అనంతపురంలో ఇటీవల జిల్లా కలెక్టరు శ్రీ ఎం. నారాయణరావు అధ్యక్షతన ఐక్యరాజ్యసమితి దినోత్సవం సందర్భంగా బహిరంగ సభ జరిగినది. ప్రభుత్వ కళాశాల చరిత్ర శాఖ ప్రధానోపన్యాసకులు శ్రీ ఎ. నరసింహారావు, శ్రీ యాదాటి కోటేశ్వరి, శ్రీ కె. జి. ఎ. గుప్త ప్రసంగించారు. చివరిన కార్యదర్శి శ్రీ సత్యరంగరావు వందనసమర్పణం చేశారు.

కాకినాడ

కాకినాడ, నవంబరు 4— కాకినాడ రోటరీక్లబ్ ఇటీవల ఇక్కడ ఐక్యరాజ్య సమితి దినోత్సవాన్ని జరిపింది. పార్లమెంటు సభ్యులు శ్రీ పి. తిరుమలరావు ముఖ్యఅతిథిగా ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. రోటరీ క్లబ్ ప్రెసిడెంటు ఈ ఉత్సవానికి అధ్యక్షత వహించి ఈ రోజు ప్రాముఖ్యాన్ని గురించి వివరించారు.

ఐక్యరాజ్య సమితి ఏ విధంగా ప్రారంభమయి అభివృద్ధి చెందుతున్నదో బరోడా బ్యాంకి ఏజంటు శ్రీ ఎం. నరసింహారావు వివరించారు.

ఐక్యరాజ్య సమితిని తెల్లవారు ఏవిధంగా తమ పక్షపాతికింద వుంచుకొన్నారు, శ్రీతిక మలరావు తెలిపారు. 1965 సెప్టెంబరులో ఇండియా ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించి సమితి జనరల్ అసెంబ్లీకి వెళ్ళిన ఇండియా విదేశాంగమంత్రి శ్రీ స్వర్ణసింగ్‌కు త్రిరావు అభినందనలు తెలిపారు. శ్రీ రావు కూడా ఆ ప్రతినిధి వర్గంలో సభ్యులే. ఉపాంటును కూడా ఆయన కీర్తించారు.

శ్రీ పి. సుబ్బాయన్ వందనసమర్పణ చేశారు.

తాడంకి

మచిలీపట్నం, నవంబరు 4—తాడంకి పరిషత్ హయ్యర్ సెకండరీ స్కూల్‌లో ఇటీవల ఐక్యరాజ్య సమితి దినోత్సవం జరిగినది. వరకు శ్రీ పి. సీతారామమూర్తి అధ్యక్షత వహిస్తూ, నానాజాతి సమితి స్థాపన నుంచి నేటి వరకు దాని చరిత్ర పరిణామం విద్యార్థులకు తెలిపారు. శ్రీ తుమ్మల లక్ష్మయ్య ఐక్యరాజ్య సమితి పటిష్ఠతప్రాముఖ్యాన్ని గురించి ఉపన్యసించారు. శ్రీ ఎన్. వి.ఎస్. రామారావు నానాజాతి సమితికి లేని వైవిధ్యాలు ఐక్యరాజ్య సమితి కలిగివుండడంవలన చేకూరిన ప్రయోజనాలను గురించి ఉపన్యసించారు.

నూజివీడు

నూజివీడు, నవంబరు 4 — నవంబర్ తేదీ సాయంత్రం మూడు గంటలకు చెక్కపల్లిలో నూజివీడు తాలూకా కాంగ్రెసు కార్యకర్తల సమావేశం జరుగుతుందని, రాష్ట్ర మద్య నిషేధశాఖమంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు పాల్గొంటారని కార్యదర్శి శ్రీ అక్కినేని అచ్యుతరామయ్య తెలియచేశారు.

హైదరాబాద్

హైదరాబాద్, నవంబరు 4—

శ్రీ కె.జయప్రకాశరావు అండ్ కంపెనీ వద్ద నేటి ధరవరలు ఈవిధంగా వున్నాయి. ఫోన్ నెం.43959).

(ధరలు 100 కి. గ్రా. లకు)

పసుపు	120.00	124.00
కందులు	83.00	87.00
శెనగకందులు	80.00	82.00
నువ్వులు	108.00	111.00
సుమములు	128.00	131.00
శనగలు	146.00	150.00
పల్లీ ఉలవలు	80.00	85.00
పెసలు	82.00	84.00
కైదులు	54.00	55.00
మిర్చి	430.00	540.00
వింతవంటు	165.00	175.00
ఆముదాలు	38.00	40.00
ఉమములు	126.00	129.00
నువ్వులు (తెల్లవి)	190.00	230.00
వత్తిగింజలు	75.00	80.00
ఏడ్ల కందివప్పు	115.00	119.00
పన్ను కందివప్పు	106.00	113.00

లివర్ వ్యాధియా?
ఇందుకు తగిన చికిత్స
జమ్మివారి లివర్‌కూర్
బిడ్డల యొక్క లివర్ మరియు స్ప్లీన్ వ్యాధులకు ప్రఖ్యాత ఔషధము.
జమ్మి వెంకటరమణయ్య & సన్స్, మద్రాస్-4.
బ్రాంచీలు: బెంగుళూరు-2; కుంబకోణం; తిరువిదైవర్లి-2; హైదరాబాద్-20
JV/16/579

జమ్మివారి "మిల్క్ ఆఫ్ మెగ్నీషియా"
అమృతాదిక, మిత విరేచనకారి
"హూకో" కోరింత దగ్గు నివారణి
"సూప్రైటోన్" ఆకలిపుట్టించు, జీర్ణశక్తిని పెంచు టానికులను వాడండి.

దాళవా పండించు రైతులకు విజ్ఞప్తి
పొచ్చు దిగుబడికి తైచుంగ్ నేటివ్ 1 వరి పండించండి
పప్పుకు పంటసాయమునిచ్చు మేలుజాతి విత్తనము తైచుంగ్ నేటివ్ 1 సాయపడవు పెరవుల చక్రమ వాడకం, వాతావరణ అనుకూలత యున్నచో ఎకరాకు 60 క్వింటాల్స్ వరకు దిగుబడి యగును.
అధిక పంటసాయము కొరకు మీకు విత్తనముండు కొనవస్సును యిచ్చు కరపత్రములో యున్న విషయములను గమనించి ఆచరణలో పెట్టండి. ఎల్లప్పుడూ శుభ్రపరచిన రసాయనములో పమ్మిశ్రితమైన విత్తనములనే వాడండి. విత్తనములు 10 కేజీల గడ్డపంచులలో నీలువేయబడి యుండును.
ఈ సంవత్సరపు దాళవా పంటకుగాను తైచుంగ్ నేటివ్ 1 విత్తనము మాకే నవంబర్ 15 వ తేదీనుండి ఈ క్రింద పేర్కొనబడిన మా కేంద్రములందు అమ్మకము చేయబడును.
1. నేషనల్ సీడ్స్ కార్పొరేషన్, కొలందారెడ్డి రోడ్డు, విజయవాడ - 3.
2. నేషనల్ సీడ్స్ కార్పొరేషన్, తాడేపల్లిగూడెం.
3. నేషనల్ సీడ్స్ కార్పొరేషన్, రాజమహేంద్రవరము, నంద్యాల.
4. సెంట్రల్ సీడ్ హౌసింగు గోదాము, మెదక.
నేషనల్ సీడ్స్ కార్పొరేషన్.

ఆకాశవాణి

ఆదివారం, నవంబర్ 6

విజయవాడ

357.1 మీ (840 కిలో సై)

ఉ॥ 6.00 వందేమాతరం, సుప్రభాతం, 6.10 భక్తిరంజని, 6.45 సూక్తిముక్తావళి, 6.50 బజారు రకాలు, 7.15 సంగీత కిరణ, 7.30 అమరవాణి, 8.30 రేడియో సంగీత సమ్మేళనం, మ॥ 12.30 వింజమూరి లక్ష్మి, 1.00 రంగవల్లి, 3.00 సర్దార్ పటేల్‌పై రూపకం, 3.30 రేడియో సంగీత సమ్మేళనం, సా॥ 5.30 స్థానిక ప్రకటనలు, 5.35 బజారు భూమి ప్రణాళిక పురోగతి, 6.05 వార్తాభ్యుదయం, 6.15 ప్రాంతీయ వార్తలు, 6.25 ముఖ్య ప్రకటనలు, 6.30 మంజీరులు, 7.15 దీక్ష, 7.30 రేడియో సంగీత సమ్మేళనం, 9.20 విరామసంగీతం, 9.30 రేడియో సంగీత సమ్మేళనం.

హైదరాబాద్ - ఎ

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళధ్వని 6.10 భక్తిరంజని, 6.45 సూక్తిముక్తావళి, 6.50 వాద్యగోష్ఠి, 7.15 సంగీతకిరణ, 7.30 అమరవాణి, 7.45 లలిత సంగీతం, 8.30 రేడియో సంగీత సమ్మేళనం, మ॥ 1.00 రంగవల్లి, 1.40 చిత్రపటే, 2.00 సుగంధసంగీతం, 2.20 బాలవినోదం, 3.00 "మనసే మందిరం"-సంగీత రూపక చిత్రం. సా॥ 5.30 స్థానిక ప్రకటనలు, 5.35 విజయవాడ లో, 6.15 ప్రాంతీయ వార్తలు, 6.25 ముఖ్యప్రకటనలు, 6.30 వ్యావసాయిక విషయాలు, 7.15 దీక్ష, 7.30 రేడియో సంగీత సమ్మేళనం.

హైదరాబాద్ - బి

39.42 మీ (3850 కిలో సై)

ఉ॥ 6.00 హైదరాబాద్ ఎ వలె, మ॥ 12.30 విజయవిద్యాంసులు: వయొలిన్, 1.00 హైదరాబాద్ ఎ వలె,

కాకినాడలో పోలీసు లాఠీచార్జి పైవిచారణ: జిల్లాకలెక్టర్ హామీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి) కాకినాడ, నవంబర్ 4—

కాకినాడలో మొన్న పోలీసులు విచక్షణా రహితంగా జరిపిన లాఠీచార్జి విషయమై విచారణ జరిపిస్తామని కలెక్టర్ శ్రీ అసదుల్లా సయీద్ హామీనిచ్చారు.

మొన్న ఇక్కడ కలెక్టర్ కార్యాలయం వద్ద పికెటింగ్ చేస్తున్న విద్యార్థులు కలెక్టర్ శ్రీ సయీద్, రాజమండ్రి పట్టణం శ్రీ వైదా వెంకట నారాయణ గారల విజ్ఞప్తిపై తమ పికెటింగ్‌ను ఉపసంహరించుకొన్నారు.

ఆ సమయంలో కొందరు ప్రదర్శకులు పోలీసు వానికి కర్రపెట్టారు అయితే నిప్పు అర్పివేశారు.

అప్పుడు పోలీసులు విచక్షణా రహితంగా లాఠీచార్జి జరిపారు. ప్రజలను అక్కడనుంచి వెళ్ళిపొమ్మని విజ్ఞప్తి చేస్తున్న ఏ. ఎస్. పి. నాయకుడు శ్రీ కాకా జనార్దనరావును, అప్పుడే కార్యాలయంలోకి వస్తున్న గుమాస్తాలను, కలెక్టర్ కార్యాలయం ముందు విరసదీక్ష వహిస్తున్న మరికొందరిని కూడా పోలీసులు కొట్టారు. శ్రీ జనార్దనరావును అప్పట్రిలో చూచారు. ఆయన కోడతుంటున్నారు.

కలెక్టర్, పోలీసు సూపరింటెండెంటు దెబ్బలు తగిలినవారిని కలుసుకొని తమ విచారం వ్యక్తం చేశారు.

విచారణ జరిపి, బాధ్యులయిన వారిపై చర్య గైకొంటామని వారు హామీ నిచ్చారు.

ఒకటవతేదీన లాఠీదెబ్బలు తగిలిన ఒక పోరాట అమ్మకొనే వ్యక్తి నిన్న ఉదయం చనిపోయాడు.

కొందరు దౌర్జన్యంగా సూర్యారావుపేట సబ్‌పోస్టాఫీసులోనికి మూడవతేదీన ఉదయం ప్రవేశించి రికార్డు తగులబెట్టారు. అగ్గిపెట్టెలు మండలను అర్పివేశాయి. పోలీసులు సమూహాన్ని చెదరగొట్టారు. 144వ సెక్షన్ ఏర్పాటు పెట్టారు.

శ్రీ అమృతరావు దీక్ష విరమణ వార్త ఇక్కడ సంతోషం కలిగించింది.

పౌరశాంతి సంఘానికి చెందిన యుతులు పి. వి. కె. రావు, పి. ఎస్. శర్మగారలను ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద నిన్న సాయంత్రం అరెస్టుచేశారు.

పార్లమెంటులో ప్రకటన వెలువడేవరకు విద్యార్థుల విరసన దీక్షను కొనసాగిస్తామన్నారు. దీక్ష కొనసాగుతున్నది.

పోలీసు లాఠీ చార్జిపై బంద్ నాయకుల ఆరోపణలు

పోలీసు అధికారి ఖండన

హైదరాబాద్, నవంబర్ 4—నవంబర్ రెండవ తేదీన పోలీసులు అనవసరంగా లాఠీచార్జి జరిపి, బాష్పవాయువు ప్రయోగించారని కొందరు బంద్ నాయకులు ఆరోపించినట్టు కొన్ని ఉర్దూ పత్రికలు వచ్చిన వార్తలను నిజాం పోలీసు కమిషనర్ శ్రీ ప్రహ్లాద్ సింగ్ తీవ్రంగా ఖండించారు.

సమూహాన్ని చెదరగొట్టడానికి తప్పని పరిస్థితులలోనే పోలీసులు లాఠీచార్జి జరపవలసి వచ్చిందని కమిషనర్ వివరించారు.

శ్రీయుతులు అబ్దుల్ వహీద్ ఒవైసీ, సుల్తాన్ సలాహుద్దీన్ ఒవైసీ గారలు అలా పిలిచినట్లు పోలీసులు మక్కా మసీదు, మౌలా మసీదులవంటి పవిత్ర స్థలాలలోనికి వెళ్ళలేదని కూడా ఆయన అన్నారు.

వృద్ధాప్యపు భృతి మంజూరు పథకం

చతుర్థ ప్రణాళికలో అమలు జరగబోదని మంత్రి సూచన

న్యూఢిల్లీ, నవంబరు 4— చతుర్థ ప్రణాళికలో పేదలకు వృద్ధాప్యపుభత్యాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం విరమించింది.

నిన్న లోకసభలో ఒక సభ్యుని ప్రశ్నకు ప్రణాళికా మంత్రి శ్రీ అశోకమెహతా సమాధానమిస్తూ ఈ విషయాన్ని సూచించారు.

ఈ పథకాన్ని అమలుజరపడానికి అయిదేళ్ళకు 160 కోట్ల రూపాయల మేరకు అదనపు కాగలదని, ఈ డబ్బును సమకూర్చడం ప్రభుత్వానికి సాధ్యంకాదని ఆయనఅన్నారు.

ఇంకా పెద్దు ప్రాధాన్యతలనిచ్చిన ప్రాజెక్టులు, వ్యవసాయాది కార్యక్రమాలు ఎలా వున్నవన్నారు.

అయితే పెక్కుమంది సభ్యులు లేవి ఈ పథకాన్ని దేశవ్యాప్తంగా కాకపోతే కనీసం ప్రయోగాత్మకంగానైనా అమలు జరపాలని కోరారు.

శ్రీ అశోకమెహతా సమాధానమిస్తూ కొన్ని రాష్ట్రాల్లో ప్రయోగాత్మకంగా యిది వరకు యీ పథకాన్ని ప్రారంభించినవని, ఇతర రాష్ట్రాలు వాటికి యిష్టమైతే దీనిని చేపట్టవచ్చునని అన్నారు.

రామేశ్వరం-మద్రాసు ప్యాసింజరుకు ప్రమాదం

మద్రాసు, నవంబరు 4— రామేశ్వరం-మద్రాసు ప్యాసింజరు రైలు నిన్న పక్కం-మధురాంతకం స్టేషన్‌ల మధ్య ప్రమాదానికి గురి అయింది.

అరుబోగీలు పట్టాలు తప్పినవని, కొందరు ప్రయాణీకులకు స్వల్పంగా గాయాలు తగిలినవని ఇక్కడ రైల్వే కేంద్ర కార్యాలయానికి చేరిన వార్తలు తెలుపుకున్నవి. ప్రమాదానికి కారణాలు తెలియలేదు.

కాంబరంలో తీవ్ర భూకంపం వచ్చే అవకాశాలు లేవని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం తెలియజేశారు.

మంత్రి ప్రకటనపై ప్రశ్నలు వేసే సంప్రదాయం

కొనసాగించడంపై లోకసభలో చర్చ

న్యూఢిల్లీ, నవంబరు 4— ప్రణాళికా సంఘంపై వైనా మంత్రి ప్రకటన చేసినతర్వాత ఆ ప్రకటనపై ప్రశ్నలు వేసే సంప్రదాయం గత 35 సంవత్సరాలుగా అమలులో వున్నది.

అయితే ఆ సంప్రదాయాన్ని కొనసాగించాలా అవసరంలేదా అన్న విషయమై నిన్న లోకసభలో సుమారు అరగంటసేపు చర్చ జరిగింది.

నిబంధనలలో ప్రశ్నలకు అనుమతించరాదని వుంది.

35 సంవత్సరాలుగా వస్తున్న సంప్రదాయాన్ని పాటించాలని ప్రతిపక్ష సభ్యులు కోరగా, నిబంధనలప్రకారం వ్యవహరించాలని కాంగ్రెసు సభ్యులు సూచించారు.

ఈ విషయమై తాను ఒకటి రెండు రోజులలో తన రూలింగ్ యివ్వగలనని స్పీకర్ తెలిపారు.

స్పీకర్‌కు ప్రతిపక్ష సభ్యుల లేఖ

న్యూఢిల్లీ, నవంబర్ 4— లోకసభలో నిన్న ప్రతిపక్షాల సభ్యులు స్పీకర్‌కొక లేఖ వ్రాస్తూ ప్రశ్నోత్తరాల సమయం పూర్తి కాగానే సభ్యులు ప్రధాన విషయాలనుగురించి ప్రస్తావించడానికి కేటాయించిన సమయాన్ని అరగంటకు తగ్గించడాన్ని గురించి కార్యక్రమాల వలనో వంతున్నగాని, నిబంధనల కమిటిని గాని, లేదా రెండంటిని గాని తిరిగి సంప్రతించాలని కోరారు.

ఈ లేఖ వ్రాసిన వారు వరా నాయకుడు శ్రీ సత్యనారాయణ సింగ్ కూడా సంతకాలు చేశారని తెలుస్తున్నది.

బీహార్‌కు ఆహార ధాన్యాలు

కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 4— బీహార్‌కు ఈ నెలలో లక్ష టన్నులు, వచ్చేనెలలో 125 వేల టన్నుల ఆహారధాన్యాలను సరఫరా చేయగలమని కేంద్ర ఆహార, వ్యవసాయశాఖామంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం మొన్న ఇక్కడ బీహార్‌కు చెందిన కాంగ్రెసు ఎం. పి. ఒకరితో చెప్పారు.

1967 జనవరి నుంచి మార్చివరకు నెలకు రెండు లక్షల టన్నుల చొప్పున ఆహారధాన్యాలను సరఫరా చేయగలమన్న అభిప్రాయాన్ని ఆయన వెలిబుచ్చారు.

"ఇండియా అణ్వస్త్రాలు నిర్మించాలి" -లోకసభలో సూచన

న్యూఢిల్లీ, నవంబర్ 4—

ఇండియా అణ్వస్త్రాలు నిర్మించాలని, లేకపోతే తిరిగి శత్రువులు మనలను ఓడించగలరని నిన్న లోకసభలో ఒక సభ్యుడు సూచించారు.

ప్రభుత్వం సత్వరంగా ఆహారధాన్యాల విల్వంపు పెంపొందించాలని, వివిధ రాష్ట్రాల మధ్య స్వేచ్ఛగా రవాణాకు అనుమతించాలని కాంగ్రెసు సభ్యుడు శ్రీ హెచ్. పి. మాథుర్ లోకసభలో కోరారు.

ప్రభుత్వంపై జనసంఘం ప్రతిపాదించిన అవిశ్వాసతీర్మానాన్ని గురించి నిన్న లోకసభలో జరిగిన చర్చలో శ్రీ మాథుర్ సంగంగిస్తూ ప్రభుత్వ ఆహార విధానం పేలాన్ని విఫలంచేదిగా వుందరా దన్నారు.

అవిశ్వాసతీర్మానాన్ని అర్థరహితమైనదిగా పరిగణించే వారిలో తానొకడను కానని మాథుర్ చెబుతూ, ఈ తీర్మానాన్ని ప్రతిపక్షాలే అంతగా పట్టించుకొనక పోవడం విచారకరమన్నారు.

ప్రభుత్వంపట్ల విశ్వాసం వున్నది లేదిది తెలుసుకొనడానికి ఒకమైన పరీక్ష జనరల్ ఎన్నికలన్న మాసానీ అభిప్రాయంతో తాను ఏకీభవిస్తున్నానన్నారు.

"బంద్" ఉద్యమాలను ఎవరు నిర్వహిస్తున్నారో తెలుసుకొనాలని తాను ప్రభుత్వాన్ని కోరుతున్నానని మాథుర్ చెబుతూ ఈ బంద్‌లకు లక్షలాది రూపాయలు ఖర్చు కాగలదని తెలుస్తున్నదని, ప్రతిపక్షాలవారు యింత డబ్బును ఎలా సంపాదిస్తున్నారర్నది తాను తెలుసుకొనగోరుతున్నానని ఆయన అన్నారు.

దేశరక్షణ నిబంధనల చట్టాన్ని మసానీ దుర్వినియోగం చేసినందుకు మాథుర్ అసమ్మతి తెలిపారు.

ఈ చట్టాన్ని ఇటీవల రెండు సరిహద్దు రాష్ట్రాలలో తప్పు మార్గంలో వినియోగించ లేదన్నారు.

గందరగోళాన్ని కోరే కమ్యూనిస్టులకు మసానీ తోడ్పడుతున్నారని మాథుర్ ఆరోపించారు.

ఎస్. ఎస్. పి. సభ్యుడు శ్రీ యశపాల్ సింగ్ ప్రసంగిస్తూ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కాంగ్రెసు ప్రభుత్వం తప్పుడు విధానాలనే అవలంబిస్తున్నదని విమర్శించారు.

ఇండియా అణ్వస్త్రాలు నిర్మించాలని లేకపోతే శత్రువులు మనలను తిరిగి ఓడించగలరని ఆయన అన్నారు.

గోవధను వెంటనే నిషేధించాలని కూడా ఆయన కోరారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఆర్. ఎస్. పాండే ప్రసంగిస్తూ ప్రతిపక్ష సభ్యులు స్థానాలు ఖాళీగావున్న విషయాన్ని ప్రస్తావించి ప్రతిపక్షాలవారు నిరాశచెందారు.

అవిశ్వాస తీర్మానాలు ప్రతిపాదించే విధానాన్ని వారు దుర్వినియోగం చేశారని, ఎదుటివారు ఏమి చెబుతున్నారో వినడానికి కూడా వారు వరలో లేరని ఆయన అన్నారు.

ఆహార పరిస్థితిని గురించి పాండే ప్రస్తావిస్తూ దిగుమతులవల్ల మన ఆత్మగౌరవం దెబ్బతినే ప్రమాదమున్నా ప్రజలకు ఆహారం అందచేయడం ప్రభుత్వ ప్రధాన కార్యక్రమం అన్నారు.

ప్రస్తుత క్లిష్టపరిస్థితులను ప్రభుత్వం దృష్టిలో ఉంచి ఒక ప్రత్యేక రైతుమ పడవుతారు.

కొనగలదన్న విశ్వాసం తనకు కలదని ఆయన చెప్పారు.

ప్రతి పక్షాలు నిర్వహిస్తున్న బంద్‌లను కూడా ఆయన విమర్శించారు.

మరొక కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎం. ఎస్. ద్వివేది ప్రసంగిస్తూ ప్రజల సంక్షేమమే ధ్యేయమని, ప్రతిపక్షాలు నిజంగా భావిస్తే అనావృష్టికి గురైన ప్రాంతాలలో అవి సహాయ కార్యక్రమాలు చేపట్టి వుండేవని, ఇలా ప్రదర్శనలు జరిపి వుండేవి కావని అన్నారు.

శ్రీమతి సుభద్రాజోషి (కాంగ్రెసు) మట్లాడుతూ విద్యార్థుల ఆందోళనలను తమ ప్రయోజనాలకు వినియోగించుకొనడానికి ప్రతిపక్షాలు యత్నిస్తున్నవన్నారు.

హైదరాబాద్, నవంబరు 4— అఖిల భారత స్వతంత్రపార్టీ నాల్గవ వార్షిక సభ డిసెంబర్ 12, 13 తేదీలలో న్యూఢిల్లీలో జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్‌నుంచి ఈసభలకు పాలూనే ప్రతినిధులు- పౌరకార్యదర్శిమై విజయవాడ

క్రీడాభిరామం

నేషనల్ వాలీబాల్ పోటీలు:

ఢిల్లీ, మధ్యప్రదేశ్ జట్టులపై ఆంధ్రప్రదేశ్ బాలుర గెలుపు

హైదరాబాద్, నవంబరు 4— ఇక్కడ జనరల్ కె. ఎం. కరియప్ప అధ్యక్షతను జరుగుతున్న నేషనల్ వాలీబాల్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ బాలురజట్టు విజయపరంపర సాధించడంతో పాటు ప్రేక్షకుల మదు లి[illegible] సొందింది

నిన్న రెండవ రోజున జరిగిన పోటీలలో ఉదయం ఆంధ్రప్రదేశ్ బాలుర జట్టు ఢిల్లీ జట్టును 15-4, 15-8 స్కోరుతో ఓడించింది.

సాయంత్రం జరిగిన పోటీలలో ఆంధ్రప్రదేశ్ జూనియర్స్ జట్టు మధ్య ప్రదేశ్ జట్టును 15-13 15-13తో ఓడించింది.

ఆంధ్రప్రదేశ్ శ్రీజ ఢిల్లీజట్టును 15-3, 15-0 తేడాతో ఓడించి సులువిజయం సాధించింది.

పరేడ్ మైదానంలో జరుగుతున్న ఈపోటీలలో ఆంధ్రబాలురలో బిజేందర్ కుమార్, సుధాకర్‌రెడ్డి మరియు జట్టు విజయానికి ప్రధానంగా కృషిచేశారు.

జీ టోపీ వాయిదా

మద్రాసు, నవంబర్ 4— ఆంధ్ర, మద్రాసు జట్టులమధ్య 5, 6, 7 తేదీలలో పీలంలో జరుగనున్న రంజీట్రోఫీ పోటీలను వాయిదా వేశారు.

ఇండియన్ క్రికెట్ కంట్రోలుబోర్డు కార్యదర్శి శ్రీ [illegible], శ్రీనివాస్ ఈ విషయాన్ని [illegible]

[illegible] లేకపోవడం వల్ల ఆంధ్ర క్రికెట్ అసోసియేషనూ తెలియజేసిన కారణంగా ఈ నిర్ణయం జరిగినట్టు ఆయన చెప్పారు.

ఇండియా హాకీ జట్టు: పర్యటన రద్దు

న్యూఢిల్లీ, నవంబర్ 4—బ్యాంకాక్‌లో జరగవలసిన ఆసియా క్రీడలలో భారత హాకీ జట్టు పర్యటన రద్దు అయింది.

అఖిలభారత క్రీడామండలి ఉప సంఘం తమకు తెలియజేసిన కారణంగా ఈ నిర్ణయం జరిగినట్టు ఆయన చెప్పారు.

నేషనల్ వాలీబాల్ పోటీలు

క్రీడాభిరామం

విజయవాడలో బాల్ బాడ్మింటన్ టోర్నమెంటు

విజయవాడ, నవంబర్ 4—ఎం. ఖాసిం హుస్సేన్ మెమోరియల్ బాల్ బాడ్మింటన్ పోటీలు డిసెంబర్ 15 నుంచి 19వ తేదీవరకు ఇక్కడ జరుగుతాయి.

రాష్ట్రంలోని ఆర్. టి. సి. ఉద్యోగులు మాత్రమే దీనిలో పాల్గొనడానికి అర్హులు.

టోర్నమెంటును నిర్వహించడానికి ఈ దిగువ సభ్యులను ఎన్నుకొన్నారు. అధ్యక్షులు శ్రీ ఎస్. ఎ. క్వాద్రి ఉపాధ్యక్షులు, శ్రీ బి. వి. కేశవగోపాలరావు, కార్యదర్శి శ్రీ ఇ. రాజగోపాల్ సంయుక్త కార్యదర్శులు శ్రీయుతులు షేక్ జహీరుద్దీన్, వి. ఎ. కృష్ణమూర్తి, ఇతర అయిదుగురు సభ్యులు.

నవంబర్ 15వ తేదీవరకు దరఖాస్తులు పంపవచ్చు. దరఖాస్తులను కార్యదర్శి, ఎం. ఖాసిం హుస్సేన్ మెమోరియల్ బాల్ బాడ్మింటన్ పోటీల నిర్వహణ సంఘం, ఆర్. టి. సి. ఆర్. టి. సి. వర్క్‌షాప్, విజయవాడ-7 చిరునామాకు పంపాలి.

గుంటూరులో ఫ్రెండ్లీ క్రికెట్ మాచ్ డ్రా

గుంటూరు, నవంబర్ 4—లయోలా పబ్లిక్ పాఠశాల గుంటూరుకు, లయోలా కళాశాల విజయవాడకుమధ్య ఇక్కడ జరిగిన ఫ్రెండ్లీ క్రికెట్ మాచ్ డ్రా అయింది. పబ్లిక్ పాఠశాల కెప్టెన్ శ్రీ ఆర్. గిరిధర్ బాలింగులో తన ప్రతిభను చూపాడు.

పసికందుల మైనెలచిందులు

శ్రీ గిరిజా గైడ్స్

3.4.5 తరగతులకు ప్రతిగైడునందు అన్నిసబ్జెక్టులుంటాయి!

ఏదో మీ పుణ్యమా!

శ్రీ సబ్ [illegible] పురుగు మందులు కాపాన్, కుమాన్ సువాన్, మరియు డైమెక్రాన్ వాడి మీ పంటలను పురుగుల బారినుండి పూర్తిగా రక్షించుకొండి.

సోల్ డిస్ట్రిబ్యూటర్స్:

ఫారం కెమికల్స్

పట్నం బజారు — గుంటూరు

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2. Editor: Narla Venkateswara Rao.